శనివారం
SATURDAY
7-11-2026

సంపుటి (Volume):2 || సంచిక: (Issue): 129

జగిత్యాల
JAGITIAL

పేజీలు: (PAGES):12
వెల (PRICE): 2.00

Circulated to Telangana
Published from Jagitial

PRGI REGD NO: TGTEL/25/A1385

www.evarthalu.com

నేటి ఈవార్తలు

NETI EVARTHALU దినపత్రిక



ప్రధాని మోదీతో తమిళనాడు గవర్నర్ భేటీ

- న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా సమావేశం
- తమిళనాడు అభివృద్ధిపై చర్చలు
- ప్రజల సంక్షేమం, పురోగతిపై సమాలోచనలు
- ఆత్మీయ స్వాగతానికి ప్రధానికి గవర్నర్ కృతజ్ఞతలు

తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురూ చర్చించారు. తమిళనాడు ప్రగతికి అవసరమైన చర్యలు, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి సంబంధించిన విషయాలు ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చాయి. తమిళనాడు సమగ్ర అభివృద్ధి, వివిధ రంగాల్లో పురోగతి సాధించే అంశాలపై గవర్నర్ ప్రధానితో అభిప్రాయాలు పంచుకున్నారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, అభివృద్ధి అవకాశాలపై చర్చించినట్లు గవర్నర్ కార్యాలయం వెల్లడించింది.

న్యూఢిల్లీ, నవంబర్ 6 :

రాష్ట్ర ప్రగతికి సంబంధించిన అంశాలపై ప్రధానితో మాట్లాడే అవకాశం లభించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజల సంక్షేమం, సామాజిక అభివృద్ధి, రాష్ట్ర పురోగతికి సంబంధించిన అంశాలు సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. తమిళనాడు అభివృద్ధి ప్రయాణంలో కేంద్ర ప్రభుత్వ సహకారం, వివిధ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై ఇరువురు నాయకులు చర్చలు జరిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సాధించడంపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా తనకు ఆత్మీయ స్వాగతం పలికి, విలువైన సమయాన్ని కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి గవర్నర్ రాజేంద్ర (మిగతా 2వ పేజీలో)



దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు



- ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి
- సానుకూలంగా స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ

వికారాబాద్, నవంబర్ 6 :

సొంత ఇళ్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, వారి కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులు వికారాబాద్ పట్టణంలోని ప్రజాభవన్‌లో తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు.

ఎన్నో ఏళ్లుగా సొంత ఇళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి ఇళ్లను కేటాయించాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులతో అద్దె ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని వివరించారు. వికారాబాద్ పట్టణ పరిధిలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి దివ్యాంగుల కోసం ప్రత్యేక నివాస కాలనీ ఏర్పాటు చేయాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఒకే ప్రాంతంలో నివాస సౌకర్యం కల్పిస్తే (మిగతా 2వ పేజీలో)



ప్రయాణికులకు పొన్నం ప్రభాకర్ దీపావళి కానుక!

మెట్రో - ఆర్టీసీ ఉమ్మడి పాస్‌ల ధరలు భారీగా తగ్గింపు

నెలవారీ పాస్‌పై రూ.4,500 వరకు ఆదా

నవంబర్ 8 నుంచి కొత్త ధరలు అమల్లోకి

హైదరాబాద్, నవంబర్ 6 :

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి కానుకగా మెట్రో రైలు, ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ పాస్‌ల ధరలను భారీగా తగ్గించినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. నిత్యం నగరంలో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు, సామాన్య ప్రజలపై రవాణా ఖర్చుల భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజా రవాణా సేవలను మరింత అందుబాటులోకి (మిగతా 2వ పేజీలో)

బంగారం-వెండి ధరలు

బంగారం-వెండి ధరలు (హైదరాబాద్‌లో)

గ్రాము-24 క్యారెట్స్):	రూ.14,602
వెండి (కిలో):	రూ.2,10,000
ప్లాటినం (గ్రాము):	రూ.4,239

విశ్వవాణి



మానవ కణాల్లో వృద్ధాప్య లక్షణాలను కేవలం రసాయన సమ్మేళనాలతోనే తగ్గించే మార్గాన్ని హార్వర్డ్ వైద్య కళాశాల పరిశోధకులు గుర్తించారు. డేవిడ్ సింక్లెయిర్ నేతృత్వంలోని బృందం ఆరు రకాల రసాయన సమ్మేళనాల మిశ్రమాలను అభివృద్ధి చేసింది. వీటితో వృద్ధాప్యానికి గురైన మానవ కణాల్లో జన్యువుల క్రియాశీలతకు సంబంధించిన నమూనాలు తిరిగి యవ్వన దశలో ఉన్న కణాల మాదిరిగా మారినట్లు పరిశోధకులు గుర్తించారు. కణ కేంద్రకం, మిగతా కణ భాగాల మధ్య జన్యు సమాచార రవాణాలో వయసుతో వచ్చే మార్పులు కూడా మెరుగుపడ్డాయని వెల్లడించారు.

లక్డీకాపూల్‌లో వన్‌వేకు రంగం సిద్ధం!

బైక్‌పై క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీపీ సజ్జనర్

ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు కొత్త మార్గాల రూపకల్పన



ప్రయోగాత్మకంగా అమలు చేసి తుది నిర్ణయం

కేబీఆర్ పార్క్ మార్గంలో మరో ట్రాఫిక్ లేన్ ఏర్పాటుకు చర్యలు

హైదరాబాద్, నవంబర్ 6 :

నిత్యం వాహనాల రద్దీతో ఇబ్బందులు ఎదురవుతున్న లక్డీకాపూల్ పరిసరాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలను సులభతరం చేసేందుకు వన్‌వే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని భావిస్తున్నారు.

నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ శుక్రవారం బైక్‌పై క్షేత్రస్థాయి పర్యటన చేపట్టి ప్రతిపాదిత మార్గాలను పరిశీలించారు. ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి.జోయెల్ డేవిస్, డీసీపీ అవినాశ్ కుమార్‌తో కలిసి ద్వారకా హోటల్, పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్, హెచ్‌డీఎఫ్‌సీ, ఇక్బాల్ మినార్, రవీంద్రభారతి, లక్డీకాపూల్ చౌరస్తా, ఓల్డ్ కంట్రోల్ రూమ్ జంక్షన్ (మిగతా 2వ పేజీలో)



350 కిలోమీటర్ల పాదయాత్ర!

ఆదోని నుంచి హైదరాబాద్‌కు సాయన్న

తొమ్మిది రోజుల పాటు కొనసాగిన కాలినడక ప్రయాణం

జూబ్లీహిల్స్ నివాసంలో రేవంత్‌రెడ్డితో భేటీ

శాలువా కప్పి అభిమానిని అభినందించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్, నవంబర్ 6 :

ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిని కలుసుకోవాలన్న బలమైన ఆకాంక్ష ఓ అభిమానిని ఏకంగా 350 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించేలా చేసింది. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన సాయన్న తన అభిమానాన్ని చాటుకుంటూ తొమ్మిది రోజుల పాటు పాదయాత్ర చేసి హైదరాబాద్ చేరుకున్నారు. ముఖ్యమంత్రిని ప్రత్యక్షంగా కలుసుకోవాలన్న లక్ష్యంతో ప్రారంభించిన ఈ ప్రయాణం అందరి దృష్టిని ఆకర్షించింది.

ఆదోని నుంచి హైదరాబాద్ వరకు ఆయన సాగించిన సుదీర్ఘ ప్రయాణం అభిమానానికి నిదర్శనంగా నిలిచింది. అక్టోబర్ 29న ఆదోని నుంచి సాయన్న తన ప్రయాణాన్ని ప్రారంభించారు. దాదాపు 350 కిలోమీటర్ల దూరాన్ని కాలినడకన అధిగమిస్తూ తొమ్మిది రోజుల పాటు ముందుకు సాగారు. మార్గమధ్యంలో ఎదురైన ప్రయాణ కష్టాలను అధిగమించి తన లక్ష్యాన్ని చేరుకోవాలనే (మిగతా 2వ పేజీలో)

పికో టెక్నాలజీ కార్యాలయం ప్రారంభం

ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థకు నగరంలో కార్యకలాపాలు

ఆర్థిక మార్కెట్లకు ఆధునిక పరిష్కారాలు అందించనున్న సంస్థ

హైదరాబాద్ సాంకేతిక రంగానికి మరింత బలం

యువతకు కొత్త ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

హైదరాబాద్, నవంబర్ 6 :

ప్రపంచ స్థాయి సాంకేతిక సేవల సంస్థ పికో టెక్నాలజీ హైదరాబాద్‌లో తన కార్యాలయాన్ని ప్రారంభించింది. మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ కార్యాలయాన్ని ప్రారంభించగా, సంస్థ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి జారోడ్ యూస్టర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిష్కారాలను అందిస్తున్న పికో సంస్థ హైదరాబాద్‌లో కార్యకలాపాలు ప్రారంభించడం నగర అభివృద్ధికి మరో ముందడుగుగా మంత్రి శ్రీధర్ బాబు అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా (మిగతా 2వ పేజీలో)



రాశి ఫలాలు

7.11.2026

మేషం: ఊహించని కలహాలు కలుగుతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో అవరోధాలు కలుగుతాయి. వృత్తి వ్యాపారాలలో శ్రమ తప్ప ఫలితం కనిపించదు. వ్యాపారాలు, ఉద్యోగాలు మందకోడిగా సాగుతాయి. వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. అనారోగ్య సమస్యలు బాధిస్తాయి.

వృషభం: కుటుంబ సభ్యులతో శుభకార్యాలలో పాల్గొంటారు. సంఘంలో ప్రముఖుల ఆదరణ పెరుగుతుంది. సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. ఉద్యోగాలలో పురోగతి సాధిస్తారు. చిన్ననాటి మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మిథునం: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగాలలో అధికారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. కొన్ని పనులు మధ్యలో వాయిదా పడతాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. ఆరోగ్య సమస్యలు కొంత చికాకు పరుస్తాయి. నూతన ఋణ ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రులతో కొన్ని వ్యవహారాలలో విభేదాలు కలుగుతాయి.

కర్కాటకం: ఆప్తుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ఆర్థికంగా కొంత మెరుగైన పరిస్థితులు ఉంటాయి. ప్రయాణాలలో నూతన వ్యక్తుల పరిచయాలు కలుగుతాయి. చేపట్టిన పనులలో అనుకూల వాతావరణం ఉంటుంది. వృత్తి ఉద్యోగాలలో నూతన ప్రోత్సాహకాలు అందుతాయి. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

సింహం: సంఘంలో గౌరవ మర్యాదలకు లోటుండదు. విలువైన గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. ఇంటాబయట అనుకూల వాతావరణం ఉంటుంది. నూతన పరిచయాలు లాభసాటిగా సాగుతాయి. చిన్ననాటి మిత్రులతో విందు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపార ఉద్యోగాలు సంతృప్తికరంగా సాగుతాయి.

కన్య: ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. ఆప్తులతో కొన్ని వ్యవహారాలలో మాటపట్టింపులు కలుగుతాయి. చేపట్టిన పనుల్లో జాప్యం కలుగుతుంది. గృహ నిర్మాణ విషయమై ఆలోచనలు స్థిరంగా ఉండవు. స్వల్ప అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. ఉద్యోగాలు సామాన్యంగా సాగుతాయి. ఆర్థిక ఇబ్బందులు వలన నూతన ఋణ ప్రయత్నాలు చేస్తారు.

తుల: బంధుమిత్రులతో పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. కుటుంబ సమస్యలు కొంత చికాకు పరుస్తాయి. ముఖ్యమైన వ్యవహారాలు మందకోడిగా సాగుతాయి. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయడం మంచిది కాదు. వ్యాపారాలు కొంత నిదానంగా సాగుతాయి. ఉద్యోగమున పని ఒత్తిడి అధికమౌతుంది. వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది.

వృశ్చికం: ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. చేపట్టిన పనులు సజావుగా పూర్తి చేస్తారు. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి. ఉద్యోగాలలో హోదాలు పెరుగుతాయి. నూతన గృహ నిర్మాణ ప్రయత్నాలు వేగవంతం చేస్తారు. ఆప్తులు ఆగమనం ఆనందం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

ధనస్సు: చేపట్టిన పనులలో కార్యసిద్ధి కలుగుతుంది. నూతన వాహన కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. దూరపు బంధువుల కలయిక ఆనందం కలిగిస్తుంది. ఉద్యోగమున అధికారులతో చర్చలు సఫలం అవుతాయి. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి. నూతన వ్యాపారాలకు పెట్టుబడులు అందుతాయి.

మకరం: కుటుంబ పెద్దల ఆరోగ్యం విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. వృత్తి వ్యాపారాలు కొంత మందగిస్తాయి. ఉద్యోగాలలో ఊహించని ఇబ్బందులు కలుగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో ఆలోచనలు నిలకడగా ఉండవు. ఇంటాబయట బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: వృత్తి వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆరోగ్య విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. ఉద్యోగులకు అదనపు బాధ్యతల వలన తగిన విశ్రాంతి ఉండదు. ముఖ్యమైన పనులు శ్రమతో కానీ పూర్తి కావు.

మీనం: సోదరులతో భూవివాదాలు పరిష్కారమౌతాయి. సంఘంలో ప్రముఖుల ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనులలో యత్నకార్యసిద్ధి కలుగుతుంది. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అంచనాలు అందుకుంటారు. చిన్ననాటి మిత్రుల ఆగమనం ఆనందం కలిగిస్తుంది. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే చర్యలు

నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను ఉపేక్షించేది లేదు

సిద్దిపేట డిపో మేనేజర్ తీరుపై విచారణకు ఆదేశం

ఆర్టీసీ ఎండీతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్

కార్మికులను గౌరవంగా చూడటం అధికారుల బాధ్యత

హైదరాబాద్, నవంబర్ 6 :

ఆర్టీసీ కార్మికుల పట్ల అధికారులు గౌరవప్రదంగా వ్యవహరించాలని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ వ్యవహారశైలిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు. కార్మికులతో డిపో మేనేజర్ వ్యవహరించిన తీరుపై ఇప్పటికే ఆరా తీసినట్లు తెలిపారు. సిద్దిపేట డిపోలో మేనేజర్ కుర్చీలో కూర్చొని ఉండగా, కార్మికులు కింద కూర్చొని మాట్లాడుతున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన అంశం మంత్రి దృష్టికి వచ్చింది. ఈ ఘటనపై స్పందించిన ఆయన ఆర్టీసీ ఎండీతో మాట్లాడి సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించారు. వాస్తవాలు వెలుగులోకి రావాలని, ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో పరిశీలన జరగాలని సూచించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమం, వారి ఆత్మగౌరవానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, సంస్థ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగులను గౌరవంగా చూడటం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికి తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విచారణలో ఘటనకు బాధ్యులుగా ఎవరైనా తేలితే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసినట్లు మంత్రి తెలిపారు. పదవులు, హోదాలను అడ్డు పెట్టుకొని కార్మికులను అవమానించే ధోరణి తగదని హితవు పలికారు. అధికారులు తమ కింద పనిచేసే సిబ్బంది తో బాధ్యతాయుతంగా, మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, గౌరవం విష యంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సంస్థను ముందుకు నడిపించడంలో కార్మికుల శ్రమను గుర్తించాల్సిందేనని తెలిపారు. ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితు ల్లోనూ సహించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికా రులపై విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

దివ్యాంగులకు పరస్పర సహకారం అందడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర సేవలను పొందడం సులభమవుతుందని తెలిపారు. ప్రత్యేక కాలనీలో రహదారులు, తాగునీరు, విద్యుత్ సరఫరా, మురుగునీటి పారుదల వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. నివాస ప్రాంతం ఏర్పాటు చేసే సమయంలో దివ్యాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వీల్‌చైర్లపై ఆధారపడి ప్రయాణించే వారికి అనుకూలంగా ర్యాంపులు, విశాలమైన రహదారులు, సులభంగా రాకపోకలు సాగించే మార్గాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రదేశాలు, నివాస ప్రాంతాల్లోనూ దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్లగలిగేలా అనుకూల వాతావరణం కల్పించాలని కోరారు. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలు దివ్యాంగులకు కూడా సమానంగా అందినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దివ్యాంగుల సమస్యలను సావధానంగా విన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. అర్హులైన దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. స్పీకర్ సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడంపై భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రధాన డిమాండ్లైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ప్రత్యేక కాలనీ ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు త్వరలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, హనుమంతు, భాగ్యమ్మ, సరళ, గణేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పికో టెక్నాలజీ కార్యాలయం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక రంగ సంస్థలకు సాంకేతిక సేవలు అందించడంలో పికోకు విశేష అనుభవం ఉందని మంత్రి వివరించారు. ఇలాంటి అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్‌ను తమ కార్యకలాపాలకు కేంద్రంగా ఎంచుకోవడం నగరంపై ప్రపంచ సంస్థలకు ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోందన్నారు. ఇప్పటికే వివిధ రంగాల్లో అంతర్జాతీయ గుర్తింపు సాధించిన హైదరాబాద్‌కు పికో రాకతో సాంకేతిక పరిజ్ఞాన రంగంలో మరింత ప్రాధాన్యం లభించనుంది. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థలను రాష్ట్రానికి ఆహ్వానిస్తూ, పరిశ్రమల స్థాపనకు అవసరమైన సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు వివరించారు. పెట్టుబడులు పెరిగితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు కొత్త రంగాల్లో వ్యాపార అవకాశాలు విస్తరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సంస్థల రాకతో తెలంగాణ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించేలా యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ఒకటని తెలిపారు. ప్రపంచ స్థాయి సంస్థల్లో పనిచేసేందుకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాలను యువత పెంపొందించుకునేలా ప్రోత్సహిస్తామని భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచంలోనే ప్రముఖ సాంకేతిక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. సమాచార సాంకేతిక రంగంతో పాటు ఆర్థిక సేవలు, పరిశోధన, నూతన ఆవిష్కరణలకు నగరం కేంద్రంగా ఎదుగుతోందని గుర్తుచేశారు. మరిన్ని అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించడం ద్వారా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెంచి తెలంగాణ అభివృద్ధిని వేగవంతం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

350 కిలోమీటర్ల పాదయాత్ర!

(మొదటి పేజీ తరువాయి)

పట్టుదలతో హైదరాబాద్‌కు చేరుకున్నారు. ముఖ్య మంత్రిని కలుసుకోవాలన్న కోరికే తనకు ప్రయాణంలో ప్రేరణగా నిలిచిందని ఆయన తన చర్య ద్వారా చాటుకున్నారు. హైదరాబాద్ చేరుకున్న సాయన్న నేరుగా జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లారు. అక్కడ రేవంత్‌రెడ్డిని కలుసుకుని తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఆదోని నుంచి ఇంతదూరం కాలినడకన వచ్చి తనను కలుసుకోవాలన్న సాయన్న ఆకాంక్షను ముఖ్యమంత్రి అభినందించారు. ఆయన ప్రయాణ వివరాలను తెలుసుకుని ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాయన్నకు శాలువా కప్పి అభినందించారు. తొమ్మిది రోజుల పాటు శ్రమించి తనను కలుసుకోవడానికి వచ్చిన అభిమానిని ఆప్యాయంగా స్వాగతించారు. సాయన్న చూపిన అభిమానానికి ముఖ్యమంత్రి స్పందించిన తీరు ఈ భేటీకి ప్రత్యేకతను తీసుకొచ్చింది

. ఆదోని నుంచి హైదరాబాద్ వరకు సాగిన ఆయన పాదయాత్ర లక్ష్యసాధనలో పట్టుదలకు ఉదాహరణగా నిలిచింది. రాజకీయ నాయకులపై అభిమానాన్ని వ్యక్తం చేయడానికి ఒక్కొక్కరు ఒక్కో విధానాన్ని ఎంచుకుంటుంటారు. అయితే సాయన్న మాత్రం తన అభిమానాన్ని చాటుకోవడానికి వందల కిలోమీటర్ల ప్రయాణాన్ని ఎంచుకున్నారు. తొమ్మిది రోజుల పాటు కాలినడకన సాగి ముఖ్యమంత్రిని కలుసుకోవడంతో ఆయన ఆకాంక్ష నెరవేరింది. ఈ ఘటన అభిమానానికి, పట్టుదలకు నిదర్శనంగా నిలుస్తూ పలువురి దృష్టిని ఆకర్షిస్తోంది.

ప్రధాని మోదీతో తమిళనాడు గవర్నర్ భేటీ

న్యూఢిల్లీ, నవంబర్ 6 :

తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురూ చర్చించారు. తమిళనాడు ప్రగతికి అవసరమైన చర్యలు, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి సంబంధించిన విషయాలు ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చాయి. తమిళనాడు సమగ్ర అభివృద్ధి, వివిధ రంగాల్లో పురోగతి సాధించే అంశాలపై గవర్నర్ ప్రధానితో అభిప్రాయాలు పంచుకున్నారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, అభివృద్ధి అవకాశాలపై చర్చించినట్లు గవర్నర్ కార్యాలయం వెల్లడించింది. రాష్ట్ర ప్రగతికి సంబంధించిన అంశాలపై ప్రధానితో మాట్లాడే అవకాశం లభించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

లక్డీకాపూల్‌లో వన్‌వేకు రంగం సిద్ధం!

(మొదటి పేజీ తరువాయి)

పరిసరాల్లో పర్యటించారు. రహదారుల పరిస్థితి, వాహనాల రద్దీ, ప్రమాదాలకు ఆస్కారమున్న ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతిపాదిత మార్గాల ప్రకారం ఓల్డ్ కంట్రోల్ రూమ్ నుంచి రవీంద్రభారతి మీదు గా ఇక్బాల్ మినార్ వైపు వెళ్లి సికింద్రాబాద్ చేరుకోవా లనుకునే వాహనాలను రవీంద్రభారతి నుంచి నేరుగా అనుమతించకుండా దారి మళ్లించనున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ, పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్, ఇక్బాల్ మినార్, సచివాల యం జంక్షన్ మీదుగా వెళ్లేలా మార్గాన్ని రూపొందించారు. అదేవిధంగా నిరంకారీ జంక్షన్ నుంచి ఓల్డ్ కంట్రోల్ రూమ్ వైపు వెళ్లే వాహనాలను హెచ్‌డీఎఫ్‌సీ జంక్షన్ వద్దకు నేరుగా అనుమతించకుండా పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద మళ్లించి, ఇక్బాల్ మినార్ మీదుగా రవీంద్రభారతి వైపు పంపించేలా ప్రణాళిక రూపొందించారు. సచివాల యం జంక్షన్, తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ నుంచి పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ వైపు వెళ్లే వాహనాలకు కూడా ప్రత్యామ్నాయ మార్గాన్ని ప్రతిపాదించారు. ఈ వాహనాలు ఇక్బాల్ మినార్ నుంచి రవీంద్రభారతి వైపు వెళ్లి, ఓల్డ్ కంట్రోల్ రూమ్ వద్ద యూ మలుపు తీసుకుని అసెంబ్లీ మూడో గేటు, రవీంద్రభారతి, హెచ్‌డీఎఫ్‌సీ మీదుగా పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకునేలా మార్గాలను రూపొందించారు. ఈ మార్పులతో ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల రద్దీ తగ్గి, ప్రయాణం సాఫీగా సాగుతుందని ట్రాఫిక్ అధికారులు భావిస్తున్నారు. వన్‌వే విధానంపై తుది నిర్ణయం తీసుకునే ముందు జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్ శాఖతో పాటు సంబంధిత విభాగాలతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు సీపీ సజ్జనర్ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తొలుత ప్రయోగాత్మ కంగా అమలు చేసి, ఫలితాలను పరిశీలించిన తర్వాత శాశ్వత అమలుపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. నగరంలోని ఇతర రద్దీ ప్రాంతాల్లోనూ అవసరాన్ని బట్టి వన్‌వే విధానాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు నిపుణుల సలహాలు తీసుకుంటూ శాస్త్రీయ పద్ధతుల్లో చర్యలు చేపడుతున్నామని, వాహనదారులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. లక్డీకాపూల్ పర్యటన అనంతరం సీపీ సజ్జనర్ ఇప్పటికే వన్‌వే అమల్లో ఉన్న కేబీఆర్ పార్క్ మార్గాన్ని కూడా పరిశీలించారు. అక్కడ బైక్‌పై స్వయంగా పర్యటించి వాహనాల రాకపోకలు, ప్రస్తు త ట్రాఫిక్ నిర్వహణ తీరును సమీక్షించారు. పెరుగుతున్న వాహనాల రద్దీని నియంత్రించేందుకు ప్రస్తుతం ఉన్న వన్‌వే మార్గానికి అదనంగా మరో ట్రాఫిక్ లేన్‌ను అందుబాటు లోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు ఆటంకంగా ఉన్న భూగర్భ పైపులైన్లు, విద్యుత్ స్తంభాలు తదితర సౌకర్యాలను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన తరలించనున్నట్లు వివరించారు. కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపేందుకు ట్రాఫిక్ విభాగం, జీహెచ్‌ఎంసీ, నిర్మాణ సంస్థలు కలిసి పనిచేస్తున్నాయని వెల్లడించారు.

ప్రయాణికులకు పొన్నం ప్రభాకర్ దీపావళి కానుక!

(మొదటి పేజీ తరువాయి)

తీసుకురావడంతోపాటు మెట్రో, ఆర్టీసీ సేవలను ఎక్కువ మంది వినియోగించుకునేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు రోజువారీ ఉమ్మడి ప్రయాణ పాస్‌కు రూ.400 చెల్లించాల్సి ఉండగా, ఇకపై రూ.275కే అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు. అదేవిధంగా నెలవారీ పాస్ ధరను రూ.8,500 నుంచి రూ.4,000కు తగ్గించినట్లు తెలిపారు. నవంబర్ 8 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయని వెల్లడించారు. రోజువారీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధర తగ్గింపుతో ప్రయాణికులకు రూ.125 మేర ఆదా కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ పాస్‌లో మెట్రో ప్రయాణానికి రూ.200, ఆర్టీసీ బస్సు ప్రయాణానికి రూ.75 కేటాయించినట్లు వివరించారు. రోజుకు గరిష్ఠంగా నాలుగు ఏకమార్గ ప్రయాణాలకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం కార్యాలయాలకు వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చే ఉద్యోగులు, నగరంలోని వివిధ ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఈ విధానం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఒకే ఉమ్మడి పాస్‌తో రెండు ప్రజా రవాణా సేవలను వినియోగించుకునే అవకాశం కల్పించడం ద్వారా ప్రయాణికులకు సౌకర్యం కలుగుతుందని వివరించారు. నెలవారీ ఉమ్మడి ప్రయాణ పాస్ ధరను రూ.8,500 నుంచి రూ.4,000కు తగ్గించడం వల్ల వినియోగదారులకు రూ.4,500 వరకు ఆదా కానుందని మంత్రి వెల్లడించారు. ఇందులో మెట్రో ప్రయాణానికి రూ.3,000, ఆర్టీసీ బస్సు ప్రయాణానికి రూ.1,000 కేటాయించినట్లు తెలిపారు. నెలో గరిష్ఠంగా 50 మెట్రో ఏకమార్గ ప్రయాణాలకు అనుమతి ఉంటుందని, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఎలాంటి పరిమితులు ఉండవని స్పష్టం చేశారు. ప్రతిరోజూ మెట్రో, బస్సు సేవలను వినియోగించుకునే ఉద్యోగులు, ఇతర ప్రయాణికులకు ఈ నిర్ణయం ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. నెలవారీ ప్రయాణ ఖర్చులను తగ్గించుకోవడానికి ఈ పాస్ మంచి అవకాశమని వివరించారు. హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులను అనుసంధానించడం ద్వారా ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి ప్రజా రవాణా వైపు ప్రజలను ప్రోత్సహించడం ద్వారా రహదారులపై రద్దీ, ఇంధన వ్యయం, వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజలకు అందుబాటు ధరల్లో రవాణా సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వివరించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఉమ్మడి పాస్‌ల ధరలను తగ్గించినట్లు పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దీపావళి సందర్భంగా మెట్రో – ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ పాస్‌ల ధరలను తగ్గించడం ప్రయాణికులకు ప్రత్యేక కానుకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా నెలవారీ పాస్ వినియోగదారులకు రూ.4,500 ఆదా కావడం గణనీయమైన ఊరట కలిగిస్తుందని తెలిపారు. రోజువారీ పాస్ వినియోగదారులకు కూడా తగ్గించిన ధరలతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. నవంబర్ 8 నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా రవాణాను మరింత బలోపేతం చేస్తూ ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే చర్యలు

నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను ఉపేక్షించేది లేదు.. సిద్దిపేట డిపో మేనేజర్ తీరుపై విచారణకు ఆదేశం

ఆర్టీసీ ఎండీతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్

కార్మికులను గౌరవంగా చూడటం అధికారుల బాధ్యత

హైదరాబాద్, నవంబర్ 6 : ఆర్టీసీ కార్మికుల పట్ల అధికారులు గౌరవప్రదంగా వ్యవహరించాలని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ వ్యవహారశైలిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు. కార్మికులతో డిపో మేనేజర్ వ్యవహరించిన తీరుపై ఇప్పటికే ఆరా తీసినట్లు తెలిపారు. సిద్దిపేట డిపోలో మేనేజర్ కుర్చీలో కూర్చొని ఉండగా, కార్మికులు కింద కూర్చొని మాట్లాడుతున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన అంశం మంత్రి దృష్టికి వచ్చింది. ఈ ఘటనపై స్పందించిన ఆయన ఆర్టీసీ ఎండీతో మాట్లాడి సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించారు. వాస్తవాలు వెలుగులోకి రావాలని, ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో పరిశీలన జరగాలని సూచించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమం, వారి ఆత్మగౌరవానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, సంస్థ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగులను గౌరవంగా చూడటం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికి తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విచారణలో ఘటనకు బాధ్యులుగా ఎవరైనా తేలితే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసినట్లు మంత్రి తెలిపారు. పదవులు, హోదాలను అడ్డుపెట్టుకొని కార్మికులను అవమానించే ధోరణి తగదని హితవు పలికారు. అధికారులు తమ కింద పనిచేసే సిబ్బందితో బాధ్యతాయుతంగా, మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, గౌరవం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సంస్థను ముందుకు నడిపించడంలో కార్మికుల శ్రమను గుర్తించాల్సిందేనని తెలిపారు. ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



సింగరేణిలో 1,135 మంది కార్మికుల క్రమబద్ధీకరణ

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ అమలు

సెప్టెంబరు 1 నుంచి వర్తించనున్న ఉత్తర్వులు

నవంబర్ 23లోగా అర్హుల జాబితాల సమర్పణ

క్రమ-శిక్షణతో విధులు నిర్వహించాలని యాజమాన్యం సూచన

హైదరాబాద్, నవంబర్ 6 : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో బదిలీ కార్మికులు, సాధారణ సహాయక శిక్షణార్థులుగా పనిచేస్తున్న సుమారు 1,135 మందిని సాధారణ సహాయకులుగా క్రమబద్ధీకరించేందుకు సంస్థ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇటీవల బొగ్గు గనుల ప్రాంత ప్రజాప్రతినిధుల సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. రెండేళ్ల నుంచి మూడేళ్లకు పైగా క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న కార్మికులకు తాజా ఉత్తర్వులతో ఊరట లభించనుంది. అర్హులైన ఉద్యోగులకు 2026 సెప్టెంబరు 1 నుంచి ఈ క్రమబద్ధీకరణ వర్తించనుంది. దీంతో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యకు పరిష్కారం లభించిందని కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2025 డిసెంబరు 31వ తేదీకి ముందు ఉద్యోగంలో చేరి బదిలీ కార్మికులు లేదా సాధారణ సహాయక శిక్షణార్థులుగా పనిచేస్తున్నవారు ఈ క్రమబద్ధీకరణకు అర్హులని యాజమాన్యం స్పష్టం చేసింది. భూగర్భ గనుల్లో పనిచేసేవారు కనీసం 190 పని దినాలు, ఉపరితల గనులు లేదా ఇతర విభాగాల్లో పనిచేసేవారు కనీసం 240 పని దినాలు పూర్తి చేసి ఉండాలి. 2025 డిసెంబరు 31 నాటికి లేదా అంతకుముందు ఏదైనా క్యాలెండర్ సంవత్సరంలో నిర్దేశిత పని దినాలను పూర్తి చేసినవారికి ఈ అవకాశం వర్తిస్తుంది. అర్హత ప్రమాణాలను పరిశీలించి సంబంధిత ఉద్యోగుల వివరాలను సిద్ధం చేయాలని సంస్థ అధికారులకు సూచించింది. సింగరేణి చైర్మన్, నిర్వహణ సంచాలకుడు డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు సాధారణ వ్యవహారాలు, పారిశ్రామిక సంబంధాలు, సిబ్బంది నిర్వహణ విభాగం క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హులైన కార్మికుల జాబితాలను నవంబర్ 23వ తేదీలోగా సమర్పించాలని ప్రాంతీయ జనరల్ మేనేజర్లను ఆదేశించింది. గతంలో బదిలీ కార్మికులు, బదిలీ ఫిల్లర్లను సాధారణ కార్మికులుగా క్రమబద్ధీకరించేందుకు సుదీర్ఘకాలం వేచి ఉండాల్సి వచ్చేదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు చేపడుతున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. తాజా నిర్ణయం కార్మికుల ఉద్యోగ భద్రతకు, భవిష్యత్తు అవకాశాలకు దోహదపడుతుందని అభిప్రాయపడింది. కార్మికులు గైర్హాజరు కాకుండా క్రమశిక్షణతో విధులకు హాజరుకావాలని సింగరేణి యాజమాన్యం సూచించింది. క్రమం తప్పకుండా విధులు నిర్వహించడం వల్ల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెరగడంతో పాటు సంస్థ అందించే సంక్షేమ ప్రయోజనాలు పొందేందుకు అవకాశాలు మెరుగుపడతాయని తెలిపింది. గతంలో సాధారణ సహాయకులుగా క్రమబద్ధీకరణ పొందిన పలువురు ఉద్యోగులు తమ విద్యార్హతలు, ఉద్యోగ అర్హతల ఆధారంగా అంతర్గత నియామకాలు, పదోన్నతుల ద్వారా మెరుగైన అవకాశాలు పొందిన విషయాన్ని గుర్తుచేసింది. గైర్హాజరు కారణంగా ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితులు రాకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని చైర్మన్, నిర్వహణ సంచాలకుడు డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి కోరారు. క్రమబద్ధీకరణ ద్వారా సాధారణ సహాయకులుగా గుర్తింపు పొందనున్న కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధి, విస్తరణకు కార్మికులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు కృషి

ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి

సానుకూలంగా స్పందించిన స్పీకర్ ప్రసాద్ కుమార్

అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ

వికారాబాద్, నవంబర్ 6 : సొంత ఇళ్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, వారి కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులు వికారాబాద్ పట్టణంలోని ప్రజాభవన్‌లో తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇళ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి ఇళ్లను కేటాయించాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులతో అద్దె ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని వివరించారు. వికారాబాద్ పట్టణ పరిధిలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి దివ్యాంగుల కోసం ప్రత్యేక నివాస కాలనీ ఏర్పాటు చేయాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఒకే ప్రాంతంలో నివాస సౌకర్యం కల్పిస్తే దివ్యాంగులకు పరస్పర సహకారం అందడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర సేవలను పొందడం సులభమవుతుందని తెలిపారు. ప్రత్యేక కాలనీలో రహదారులు, తాగునీరు, విద్యుత్ సరఫరా, మురుగునీటి పారుదల వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. నివాస ప్రాంతం ఏర్పాటు చేసే సమయంలో దివ్యాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వీల్‌చైర్లపై ఆధారపడి ప్రయాణించే వారికి అనుకూలంగా ర్యాంపులు, విశాలమైన రహదారులు, సులభంగా రాకపోకలు సాగించే మార్గాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రదేశాలు, నివాస ప్రాంతాల్లోనూ దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్లగలిగేలా అనుకూల వాతావరణం కల్పించాలని కోరారు. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలు దివ్యాంగులకు కూడా సమానంగా అందినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దివ్యాంగుల సమస్యలను సావధానంగా విన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. అర్హులైన దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. స్పీకర్ సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడంపై భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రధాన డిమాండ్లైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ప్రత్యేక కాలనీ ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు త్వరలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, హనుమంతు, భాగ్యమ్మ, సరళ, గణేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





యువత నైపుణ్యాభివృద్ధికి కేంద్రం-శాంసంగ్ భాగస్వామ్యం

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖతో శాంసంగ్ ఒప్పందం

సాంకేతిక కేంద్రాల ద్వారా యువతకు ప్రత్యేక శిక్షణ

ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడమే ప్రధాన లక్ష్యం

స్వయం ఉపాధికి అవసరమైన నైపుణ్యాలపై దృష్టి

న్యూఢిల్లీ, నవంబర్ 6 : యువతలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను విస్తరించే లక్ష్యంతో కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, శాంసంగ్ ఇండియా సంస్థ భాగస్వామ్యానికి ముందుకొచ్చాయి. ఈ మేరకు రెండు సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందించడం, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడం ఈ భాగస్వామ్యంలోని ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సాంకేతిక కేంద్రాల సేవలను వినియోగించుకోనున్నారు. ఇప్పటికే సాంకేతిక శిక్షణ, నైపుణ్యాభివృద్ధికి వేదికలుగా ఉన్న ఈ కేంద్రాల ద్వారా యువతకు అవసరమైన శిక్షణ అందించనున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు పరిశ్రమల్లో పనిచేయడానికి అవసరమైన ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించనున్నారు. ప్రస్తుత పారిశ్రామిక రంగంలో వేగంగా మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దడం అత్యవసరంగా మారింది. కేవలం విద్యార్హతలు మాత్రమే కాకుండా, పనిలో నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం కూడా ఉద్యోగావకాశాలను నిర్ణయిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక కేంద్రాల ద్వారా అందించే శిక్షణ యువతకు పరిశ్రమల అవసరాలను అర్థం చేసుకునేందుకు, ఉద్యోగాలకు సిద్ధం కావడానికి ఉపయోగపడనుంది.



మీరిచ్చే ప్రతి పైసా..
ప్రజాస్వామ్య పరిరక్షణకే!

ఉన్నది ఉన్నట్లు చెప్పే తత్వం..
ఎవరికీ కొమ్ముకాయని పథం..
ప్రజా సమస్యలపై యుద్ధం..
ప్రజా హితమే మా శపథం..
ప్రజాపోరులో మేము సంసిద్ధం..
ఇదే నేటి 'ఈవార్తలు' నైజం!

అక్షరమే అస్త్రంగా, ప్రభుత్వాన్ని సరైన దారిలో నడిపించే శస్త్రంగా, వార్తలను నిక్కచ్చిగా అందిస్తూ సాగుతున్న అలుపెరుగని ప్రయాణం మాది. పాలకుల తప్పులను ఎండగడుతూ, వ్యవస్థలను గాడిలో పెట్టే శక్తిమంతమైన శస్త్రం నేటి 'ఈవార్తలు'. ఎవరికీ తలొగ్గని కలం, న్యాయం కోసం గొంతెత్తే గళం.. మన పత్రిక. నిష్పక్షపాత జర్నలిజం మనుగడ సాగించాలంటే అది ప్రజాబలంతోనే సాధ్యం. మీరు అందించే ప్రతి పైసా ఆర్థిక దన్ను మాత్రమే కాదు, అక్రమాలపై మేము ఎక్కుపెట్టే అస్త్రానికి పదును. ప్రజానమస్యలపై రాజీలేని పోరాటానికి, నిజాలను నిర్భయంగా చాటిచెప్పడానికి మాతో చేయి కలపండి. సత్యాన్వేషణలో భాగస్వాములుకండి.. ప్రజాస్వామ్య పరిరక్షణలో తోడుగా నిలవండి.

- శ్రావణ్ కుమార్ బొమ్మకంటి, ఎడిటర్

సందేహాలకు 94404 55811
నంబర్‌ను సంప్రదించవచ్చు.



పండుగ ప్రయాణం.. ప్రయాణికులకు ప్రాణసంకటం!

సొంతూళ్లకు వెళ్లేందుకు రైల్వే స్టేషన్లలో పోటెత్తిన జనం

న్యూఢిల్లీ, నవంబర్ 6 : పండుగ వచ్చిందంటే కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ముఖ్యంగా ఉద్యోగాలు, ఉపాధి, చదువుల కోసం సొంత ప్రాంతాలకు దూరంగా ఉంటున్న వారు పండుగ సమయానికి స్వగ్రామాలకు చేరుకోవాలని ఆరాటపడుతుంటారు. అయితే పండుగ వేళ సొంతూళ్లకు వెళ్లాలనే ప్రయాణికుల ఆశలు రైల్వే స్టేషన్లలో నెలకొన్న రద్దీతో ఇబ్బందులుగా మారుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడంతో ప్లాట్‌ఫామ్‌లు జనసందోహంతో కిక్కిరిసిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ప్రయాణికులు నిలబడేందుకు కూడా స్థలం లేని పరిస్థితి కనిపిస్తోంది. రైళ్లు స్టేషన్‌కు చేరుకోగానే ఎక్కేందుకు ప్రయాణికులు పోటీపడుతుండటంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండుగ సెలవులు ప్రారంభం కావడంతో నగరాలు, పట్టణాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో సొంత ప్రాంతాలకు బయలుదేరుతున్నారు. ముందుగానే టికెట్లు బుక్ చేసుకున్నప్పటికీ రైళ్లలో రద్దీ కారణంగా ప్రయాణం సౌకర్యవంతంగా సాగడం లేదని పలువురు వాపోతున్నారు. సాధారణ బోగీల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ప్రయాణికులు కిక్కిరిసి ఉండటంతో కనీసం నిలబడేందుకు కూడా చోటు దొరకడం లేదు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించే వారు ఒకేచోట ఉండలేకపోతున్నారు. చిన్నారులను ఎత్తుకుని ప్రయాణించాల్సి వస్తుండటంతో తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. పండుగ సంతోషం కంటే ప్రయాణ కష్టాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే స్టేషన్లలో రద్దీ పెరగడంతో ప్లాట్‌ఫామ్‌లపై కూడా పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయి. రైలు వచ్చే సమయంలో ప్రయాణికులు ఒక్కసారిగా బోగీల వైపు కదలడంతో తొక్కిసలాట జరిగే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, చిన్నారులు రద్దీలో ముందుకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.

దళిత బాలికపై సామూహిక అత్యాచారం!

గొంతు నులిమి హత్య చేసేందుకు యత్నం

పొలంలో అపస్మారక స్థితిలో బాధితురాలు

ఫిరోజాబాద్, నవంబర్ 6 : ఉత్తరప్రదేశ్‌లో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఫిరోజాబాద్ జిల్లాలోని ఖైర్‌గఢ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతటితో ఆగకుండా నిందితులు బాలిక గొంతు నులిమి హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అక్టోబర్ 31వ తేదీ సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలిక తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో రాత్రంతా ఆందోళన చెందారు. మరుసటి రోజు ఉదయం పొలంలో బాలిక అపస్మారక స్థితిలో కనిపించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బాలికను పరిశీలించిన కుటుంబ సభ్యులు ఆమె పరిస్థితి చూసి వెంటనే ఆసుపత్రికి తరలించారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడిన అనంతరం గొంతు నులిమి ప్రాణాలు తీసేందుకు ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న బాలికకు తొలుత వైద్య సహాయం అందించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆగ్రాలోని ఎస్ఎన్ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడే వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. ఘటన తీవ్రత దృష్ట్యా బాలిక ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధిత బాలిక పరిస్థితి విషమంగా ఉందని, ఇప్పటికీ ఆమె మాట్లాడలేని స్థితిలో ఉందని కుటుంబ సభ్యులు వెల్లడించారు. తమ కుమార్తెకు జరిగిన అన్యాయాన్ని తలుచుకుంటే గుండె తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలిక ప్రాణాలతో బయటపడాలని, సాధ్యమైనంత త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు. మరోవైపు బాధితురాలికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరుతున్నారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించి, ఆమె ఆరోగ్యం మెరుగుపడే వరకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఘటనపై బాధిత కుటుంబం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బాలికపై ఇంతటి అమానుష చర్యకు పాల్పడిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తోంది. నిందితులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని కోరుతోంది.

భారత నౌకాదళానికి 'అమిని' యుద్ధనౌక

జలాంతర్గాముల వేటలో కీలక అస్త్రం.. దేశీయ పరిజ్ఞానంతో అత్యాధునిక నిర్మాణం

తేలికపాటి టార్పెడోలు, సోనార్ వ్యవస్థలు

80 శాతానికి పైగా స్వదేశీ పరికరాల వినియోగం

న్యూఢిల్లీ, నవంబర్ 6 : భారత నౌకాదళానికి మరో అత్యాధునిక యుద్ధనౌక అందుబాటులోకి వచ్చింది. జలాంతర్గాముల కదలికలను గుర్తించి, వాటిని ఎదుర్కొనే సామర్థ్యం కలిగిన 'అమిని' అనే తీరప్రాంత జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ నౌకను నవంబర్ 5న కట్టుపల్లిలో భారత నౌకాదళానికి అప్పగించారు. గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ సంస్థ దేశీయ పరిజ్ఞానంతో ఈ నౌకను నిర్మించింది. సముద్ర జలాల్లో దేశ భద్రతను మరింత బలోపేతం చేయడంలో ఈ నౌక కీలక పాత్ర పోషించనుంది. తీరానికి సమీపంలోని సముద్ర జలాల్లో జలాంతర్గాముల కదలికలను గుర్తించడం, వాటిని ఎదుర్కోవడం ఈ నౌక ప్రధాన విధి. ఇందుకోసం అత్యాధునిక తేలికపాటి టార్పెడోలు, స్వదేశీ రాకెట్ ప్రయోగ వ్యవస్థలు, సోనార్ పరికరాలను ఇందులో అమర్చారు. సముద్ర గర్భంలో శత్రు జలాంతర్గాముల ఉనికిని గుర్తించి, అవసరమైన సమయంలో ప్రతిఘటించే సామర్థ్యం దీనికి ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఈ నౌక భారత నౌకాదళ రక్షణ సామర్థ్యానికి అదనపు బలాన్ని చేకూర్చనుంది. లక్షద్వీప్ కేంద్రపాలిత ప్రాంతంలోని అమిని ద్వీపం పేరును ఈ యుద్ధనౌకకు పెట్టారు. గతంలో భారత నౌకాదళంలో సేవలందించిన 'ఐఎన్ఎస్ అమిని' నౌక జ్ఞాపకార్థం అదే పేరును కొనసాగించారు. పెట్యా-3 తరగతికి చెందిన జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ నౌకగా సేవలందించిన పాత ఐఎన్ఎస్ అమిని 2002లో విధుల నుంచి విరమించింది. పాత నౌకకు సంబంధించిన పేరును కొత్త యుద్ధనౌకకు పెట్టడం ద్వారా నౌకాదళ సంప్రదాయాన్ని కొనసాగించారు. ఈ నౌకలో 80 శాతానికి పైగా స్వదేశీ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం విశేషం. దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీ రంగానికి ఇది ప్రోత్సాహాన్నివ్వనుంది. యుద్ధనౌకల నిర్మాణంలో స్వదేశీ సంస్థల భాగస్వామ్యం పెరగడంతో పాటు సాంకేతిక నైపుణ్యం, పరిశ్రమల సామర్థ్యం అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుంది. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయ తయారీ వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యానికి ఈ నౌక నిర్మాణం తోడ్పడనుంది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంలో భాగంగా దేశీయ రక్షణ తయారీకి ప్రాధాన్యం ఇస్తున్న తరుణంలో 'అమిని' నౌక భారత నౌకాదళంలో చేరడం ప్రాధాన్యం సంతరించుకుంది. సముద్ర జలాల్లో భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన సామర్థ్యాన్ని పెంచడంతో పాటు స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై దేశ విశ్వాసాన్ని చాటుతోంది. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా మరో ముందడుగుగా ఈ నౌకను అభివర్ణించవచ్చు.



సముద్ర భద్రతలో ప్రాంతీయ దేశాల చారిత్రాత్మక ముందడుగు!

శ్రీ విజయపురంలో విజయవంతంగా ముగిసిన బిమ్‌స్టెక్ విన్యాసాలు

ఏడు దేశాల మధ్య బలోపేతమైన సముద్ర సహకారం

నౌకాదళాల మధ్య సమన్వయం, పరస్పర విశ్వాసానికి ప్రాధాన్యం

సముద్ర భద్రతతో పాటు ప్రాంతీయ అభివృద్ధే లక్ష్యం



న్యూఢిల్లీ, నవంబర్ 6: బంగాళాఖాత ప్రాంతంలో సముద్ర భద్రత, ప్రాంతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నిర్వహించిన బిమ్‌స్టెక్ సముద్ర భద్రత విన్యాసాలు విజయవంతంగా ముగిశాయి. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని శ్రీ విజయపురంలో ఈ కార్యక్రమం ముగింపు దశకు చేరుకుంది. బంగ్లాదేశ్, భూటాన్, భారత్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్ దేశాల మధ్య సముద్ర భద్రతకు సంబంధించిన సహకారాన్ని పెంపొందించడంలో ఈ విన్యాసాలు కీలకంగా నిలిచాయి. ఉమ్మడి సముద్ర ప్రాంతాల భద్రత, పరస్పర సమన్వయం, ప్రాంతీయ శాంతి స్థాపనకు దేశాలు కలిసి పనిచేయాలనే సంకల్పాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

ఢిల్లీలో జరిగిన ప్రకటనలో నిర్దేశించిన సహకార దార్శనికతతో పాటు, 2025 నవంబర్‌లో నిర్వహించిన బిమ్‌స్టెక్ సముద్ర భద్రత సహకార నిపుణుల బృందం నాలుగో సమావేశం నిర్ణయాల ఆధారంగా ఈ విన్యాసాలు నిర్వహించారు. సముద్ర ప్రాంతాల్లో ఎదురయ్యే భద్రతా సవాళ్లను సమష్టిగా ఎదుర్కోవడం, సభ్యదేశాల మధ్య సమాచార మార్పిడి, కార్యాచరణ సామర్థ్యాలను పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రాంతీయ సముద్ర భద్రతకు సంబంధించి గతంలో తీసుకున్న నిర్ణయాలను ఆచరణలోకి తీసుకురావడానికి ఈ కార్యక్రమం దోహదపడింది. విన్యాసాల్లో భాగంగా ఉన్నతస్థాయి సమావేశాలు, నౌకాశ్రయాల్లో పరస్పర సందర్శనలు, సమన్వయంతో కూడిన సముద్ర కార్యకలాపాలు నిర్వహించారు. ఆయా దేశాల ప్రతినిధులు, నౌకాదళ సిబ్బంది పరస్పరం తమ అనుభవాలను పంచుకున్నారు. సముద్రంలో సంయుక్తంగా చేపట్టే కార్యకలాపాల ద్వారా వివిధ దేశాల నౌకాదళాల మధ్య సమన్వయం, కార్యాచరణ సామర్థ్యాలను పరీక్షించారు. అత్యవసర పరిస్థితుల్లో పరస్పరం సహకరించుకునే విధానాలు, సముద్ర భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహనను పెంపొందించుకున్నారు. ఈ విన్యాసాలు సభ్యదేశాల మధ్య వృత్తిపరమైన సంబంధాలను మరింత బలోపేతం చేశాయి. సముద్ర ప్రాంతాల్లో పరస్పర విశ్వాసం పెంపొందించడంతో పాటు, ఉమ్మడి సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన సమన్వయాన్ని మెరుగుపరిచాయి. బంగాళాఖాత ప్రాంతం అంతర్జాతీయ వాణిజ్యం, రవాణా, ఆర్థిక కార్యకలాపాలకు కీలకమైన నేపథ్యంలో సముద్ర మార్గాల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఈ నేపథ్యంలో సభ్యదేశాల మధ్య సహకారం పెరగడం ప్రాంతీయ స్థిరత్వానికి ఉపయోగపడనుంది. ఉమ్మడి సముద్రాలు, ఉమ్మడి భద్రత, ఉమ్మడి అభివృద్ధి అనే నినాదంతో సాగిన ఈ కార్యక్రమం ప్రాంతీయ భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలిచింది. సముద్ర భద్రతను బలోపేతం చేయడం ద్వారా వాణిజ్యం, రవాణా, ఆర్థికాభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించవచ్చని ఈ విన్యాసాలు స్పష్టం చేశాయి. సభ్యదేశాల మధ్య పరస్పర సహకారాన్ని నిరంతరం కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని సంయుక్త కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ విన్యాసాలు మార్గం సుగమం చేశాయి.

ముఖ్యమంత్రిపై అభిమానంతో 350 కిలోమీటర్ల పాదయాత్ర!

హైదరాబాద్, నవంబర్ 6 : ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిని కలుసుకోవాలన్న బలమైన ఆకాంక్ష ఓ అభిమానిని ఏకంగా 350 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించేలా చేసింది. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన సాయన్న తన అభిమానాన్ని చాటుకుంటూ తొమ్మిది రోజుల పాటు పాదయాత్ర చేసి హైదరాబాద్ చేరుకున్నారు. ముఖ్యమంత్రిని ప్రత్యక్షంగా కలుసుకోవాలన్న లక్ష్యంతో ప్రారంభించిన ఈ ప్రయాణం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆదోని నుంచి హైదరాబాద్ వరకు ఆయన సాగించిన సుదీర్ఘ ప్రయాణం అభిమానానికి నిదర్శనంగా నిలిచింది. అక్టోబర్ 29న ఆదోని నుంచి సాయన్న తన ప్రయాణాన్ని ప్రారంభించారు. దాదాపు 350 కిలోమీటర్ల దూరాన్ని కాలినడకన అధిగమిస్తూ తొమ్మిది రోజుల పాటు ముందుకు సాగారు. మార్గమధ్యంలో ఎదురైన ప్రయాణ కష్టాలను అధిగమించి తన లక్ష్యాన్ని చేరుకోవాలనే పట్టుదలతో హైదరాబాద్‌కు చేరుకున్నారు. ముఖ్యమంత్రిని కలుసుకోవాలన్న కోరికే తనకు ప్రయాణంలో ప్రేరణగా నిలిచిందని ఆయన తన చర్య ద్వారా చాటుకున్నారు. హైదరాబాద్ చేరుకున్న సాయన్న నేరుగా జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లారు. అక్కడ రేవంత్‌రెడ్డిని కలుసుకుని తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఆదోని నుంచి ఇంతదూరం కాలినడకన వచ్చి కలుసుకోవాలన్న సాయన్న ఆకాంక్షను ముఖ్యమంత్రి అభినందించారు. ఆయన ప్రయాణ వివరాలను తెలుసుకుని ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాయన్నకు శాలువా కప్పి అభినందించారు. తొమ్మిది రోజుల పాటు శ్రమించి తనను కలుసుకోవడానికి వచ్చిన అభిమానిని ఆప్యాయంగా స్వాగతించారు. సాయన్న చూపిన అభిమానానికి ముఖ్యమంత్రి స్పందించిన తీరు ఈ భేటీకి ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఆదోని నుంచి హైదరాబాద్ వరకు సాగిన ఆయన పాదయాత్ర లక్ష్యసాధనలో పట్టుదలకు ఉదాహరణగా నిలిచింది.

భారత్-వియత్నాం రక్షణ బంధం మరింత బలోపేతం

పుణెలో సైనిక ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించిన వియత్నాం సైనిక బృందం

నవంబర్ 3 నుంచి 5 వరకు కొనసాగిన నిపుణుల పరస్పర మార్పిడి కార్యక్రమం



న్యూఢిల్లీ, నవంబర్ 6: భారత్, వియత్నాం దేశాల మధ్య రక్షణ రంగ సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. వియత్నాం ప్రజా సైన్యానికి చెందిన నలుగురు సభ్యుల ప్రతినిధి బృందం నవంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు మహారాష్ట్రలోని పుణెలో ఉన్న సైనిక ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించింది. నిపుణుల పరస్పర మార్పిడి కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన నిర్వహించారు. రెండు దేశాల సైనిక దళాల మధ్య వృత్తిపరమైన సంబంధాలను పెంపొందించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం పంచుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. ఈ పర్యటనలో భాగంగా యుద్ధ సమయాల్లో ఇంజినీరింగ్ విభాగం నిర్వహించే విధులు, సైనిక దళాలకు అందించే సాంకేతిక సహకారంపై ఇరు దేశాల ప్రతినిధులు చర్చించారు. యుద్ధ రంగంలో మార్గాల నిర్మాణం, అడ్డంకుల తొలగింపు, వంతెనల ఏర్పాటు వంటి అంశాల్లో అనుభవాలను పంచుకున్నారు. సైనిక కార్యకలాపాలు సమర్థంగా నిర్వహించేందుకు ఇంజినీరింగ్ విభాగం పోషించే కీలక పాత్రపై వివరాలు తెలుసుకున్నారు. ఆధునిక యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంపై దృష్టి సారించారు. ఉగ్రవాదులు అమర్చే పేలుడు పరికరాలను గుర్తించడం, వాటిని నిర్వీర్యం చేయడం వంటి ప్రతిఘటన చర్యలపైనా ప్రత్యేకంగా చర్చించారు. పేలుడు పదార్థాల ముప్పును ఎదుర్కొనే విధానాలు, సైనిక సిబ్బంది భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్షేత్రస్థాయిలో అనుసరించే పద్ధతులపై ఇరు దేశాల నిపుణులు తమ అనుభవాలను వివరించారు. విపత్తుల సమయంలో మానవతా సహాయం, సహాయక చర్యలు నిర్వహించడంలో సైనిక ఇంజినీరింగ్ విభాగాల పాత్రను కూడా ఈ కార్యక్రమంలో ప్రస్తావించారు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో నిర్వహించే శాంతి పరిరక్షణ కార్యక్రమాలకు అవసరమైన ఇంజినీరింగ్ సహకారంపైనా ప్రతినిధులు అభిప్రాయాలను పంచుకున్నారు. వివిధ దేశాల్లో శాంతి పరిరక్షణ విధులు నిర్వహించే సమయంలో ఎదురయ్యే సవాళ్లు, మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక ప్రజలకు సహాయక చర్యలు అందించడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. విపత్తుల నిర్వహణ, పేలుడు పరికరాల ముప్పును ఎదుర్కోవడం, అంతర్జాతీయ శాంతి పరిరక్షణ కార్యకలాపాల్లో సమన్వయంతో పనిచేయడం వంటి అంశాల్లో పరస్పర అవగాహన పెంపొందించుకోవడానికి ఈ పర్యటన దోహదపడింది. మూడు రోజుల పాటు సాగిన ఈ నిపుణుల పరస్పర మార్పిడి కార్యక్రమం భారత్, వియత్నాం సైనిక దళాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేసింది. రక్షణ రంగంలో పరస్పర సహకారం, వృత్తిపరమైన అనుబంధం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడికి ఈ భేటీ ఉపయోగపడిందని అధికారులు తెలిపారు. ఇరు దేశాల మధ్య పరస్పర విశ్వాసం, అవగాహన పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని సంయుక్త కార్యక్రమాలకు మార్గం సుగమం చేసినట్లు పేర్కొన్నారు.

లక్డీకాపూల్‌లో వన్‌వేకు రంగం సిద్ధం!

బైక్‌పై క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీపీ సజ్జనర్

కేబీఆర్ పార్క్ మార్గంలో మరో ట్రాఫిక్ లేన్ ఏర్పాటుకు చర్యలు



హైదరాబాద్, నవంబర్ 6 : నిత్యం వాహనాల రద్దీతో ఇబ్బందులు ఎదురవుతున్న లక్డీకాపూల్ పరిసరాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలను సులభతరం చేసేందుకు వన్‌వే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ శుక్రవారం బైక్‌పై క్షేత్రస్థాయి పర్యటన చేపట్టి ప్రతిపాదిత మార్గాలను పరిశీలించారు. ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి.జోయెల్ డేవిస్, డీసీపీ అవినాశ్ కుమార్‌తో కలిసి ద్వారకా హోటల్, పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్, హెచ్‌డీఎఫ్‌సీ, ఇక్బాల్ మినార్, రవీంద్రభారతి, లక్డీకాపూల్ చౌరస్తా, ఓల్డ్ కంట్రోల్ రూమ్ జంక్షన్ పరిసరాల్లో పర్యటించారు. రహదారుల పరిస్థితి, వాహనాల రద్దీ, ప్రమాదాలకు ఆస్కారమున్న ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతిపాదిత మార్గాల ప్రకారం ఓల్డ్ కంట్రోల్ రూమ్ నుంచి రవీంద్రభారతి మీదుగా ఇక్బాల్ మినార్ వైపు వెళ్లి సికింద్రాబాద్ చేరుకోవాలనుకునే వాహనాలను రవీంద్రభారతి నుంచి నేరుగా అనుమతించకుండా దారి మళ్లించనున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ, పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్, ఇక్బాల్ మినార్, సచివాలయం జంక్షన్ మీదుగా వెళ్లేలా మార్గాన్ని రూపొందించారు. అదేవిధంగా నిరంకారీ జంక్షన్ నుంచి ఓల్డ్ కంట్రోల్ రూమ్ వైపు వెళ్లే వాహనాలను హెచ్‌డీఎఫ్‌సీ జంక్షన్ వద్దకు నేరుగా అనుమతించకుండా పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద మళ్లించి, ఇక్బాల్ మినార్ మీదుగా రవీంద్రభారతి వైపు పంపించేలా ప్రణాళిక రూపొందించారు. సచివాలయం జంక్షన్, తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ నుంచి పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ వైపు వెళ్లే వాహనాలకు కూడా ప్రత్యామ్నాయ మార్గాన్ని ప్రతిపాదించారు. ఈ వాహనాలు ఇక్బాల్ మినార్ నుంచి రవీంద్రభారతి వైపు వెళ్లి, ఓల్డ్ కంట్రోల్ రూమ్ వద్ద యూ మలుపు తీసుకుని అసెంబ్లీ మూడో గేటు, రవీంద్రభారతి, హెచ్‌డీఎఫ్‌సీ మీదుగా పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకునేలా మార్గాలను రూపొందించారు. ఈ మార్పులతో ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల రద్దీ తగ్గి, ప్రయాణం సాఫీగా సాగుతుందని ట్రాఫిక్ అధికారులు భావిస్తున్నారు. వన్‌వే విధానంపై తుది నిర్ణయం తీసుకునే

VANGS GLOBAL TECHNOLOGIES LLP

ePaper Pro
దసరా శుభాకాంక్షలు

DASARA SPECIAL OFFER

Launch Your Cloud-Hosted ePaper Today

Powering modern newsrooms with AI-powered image extraction & multi-language support

20% OFF ON EVERY PLAN

NEWS ONLY website · web stories · breaking news

Standard 5 GB · 5 users — SAVE 20%
- ✓ Automatic PDF extraction
- ✓ Custom domain & push alerts
- ✓ Web stories, gallery, headlines
- ✓ Country & device-wise views

~~₹8,124~~ **₹6,499**
20% OFF · SAVE ₹1,625 / YEAR

Expanded 10 GB · 10 users — SAVE 20%
- ✓ Android app + configuration
- ✓ WhatsApp & email support
- ✓ Theme builder & ID card design
- ✓ Web stories, gallery, headlines

~~₹12,499~~ **₹9,999**
20% OFF · SAVE ₹2,500 / YEAR

Full Press 15 GB · 30 users — SAVE 20%
- ✓ Android app + configuration
- ✓ WhatsApp & email support
- ✓ Theme builder & ID card design
- ✓ Web stories, gallery, headlines

~~₹16,249~~ **₹12,999**
20% OFF · SAVE ₹3,250 / YEAR

ePAPER ONLY PDF to interactive ePaper

Standard 5 GB · 5 users — SAVE 20%
- ✓ Automatic PDF extraction
- ✓ Custom domain & push alerts
- ✓ Unlimited pageviews & SEO
- ✓ Country & device-wise views

~~₹9,999~~ **₹7,999**
20% OFF · SAVE ₹2,000 / YEAR

Expanded 10 GB · 10 users — SAVE 20%
- ✓ WhatsApp & email support
- ✓ Drag & drop theme builder
- ✓ Employee ID card design
- ✓ Custom domain & push alerts

~~₹14,999~~ **₹11,999**
20% OFF · SAVE ₹3,000 / YEAR

Full Press 15 GB · 30 users — SAVE 20%
- ✓ Android app + configuration
- ✓ WhatsApp & email support
- ✓ Theme builder & ID card design
- ✓ Custom domain & push alerts

~~₹19,999~~ **₹15,999**
20% OFF · SAVE ₹4,000 / YEAR

NEWS + ePAPER the complete digital newspaper

Standard 5 GB · 5 users — SAVE 20%
- ✓ Automatic PDF extraction
- ✓ Custom domain & push alerts
- ✓ Web stories, gallery, headlines
- ✓ Country & device-wise views

~~₹17,499~~ **₹13,999**
20% OFF · SAVE ₹3,500 / YEAR

Expanded 10 GB · 10 users — SAVE 20%
- ✓ Android app + configuration
- ✓ WhatsApp & email support
- ✓ Theme builder & ID card design
- ✓ Web stories, gallery, headlines

~~₹22,499~~ **₹17,999**
20% OFF · SAVE ₹4,500 / YEAR

Full Press 15 GB · 30 users — BEST VALUE
- ✓ Android app + configuration
- ✓ WhatsApp & email support
- ✓ Theme builder & ID card design
- ✓ Web stories, gallery, headlines

~~₹32,499~~ **₹25,999**
20% OFF · SAVE ₹6,500 / YEAR

PLATFORM HIGHLIGHTS

- Smart AI image extraction
- AdSense & sponsor ad slots
- Custom domain + auto SSL
- One-click publishing
- WhatsApp sharing
- AI tagging & SEO tags
- Real-time analytics
- AWS cloud · daily backups
- YouTube video embedding

Try free for 12 days

No credit card required · Turn your print edition into a digital publication

CALL / WHATSAPP
+91 7675087378

EMAIL
hr@vangstechnologies.com

WEBSITE
www.vangstechnologies.com

SCAN TO VISIT OUR WEBSITE

SCAN TO CALL +91 7675087378

సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు

తుంగతుర్తికి గోదావరి జలాల తరలింపునకు రూ.1,000 కోట్లతో ప్రణాళిక



సూర్యాపేట, నవంబర్ 6 :

ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి సూర్యాపేటలోని రవిమహల్ కన్వెన్షన్ హాల్‌లో డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి, గతంలో ఎంపీ రఘువీర్ రెడ్డి విజయానికి పనిచేసిన స్ఫూర్తితోనే సర్వోత్తమ్ రెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తామని, వారికి నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 2034 వరకు కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, ఇందిర మ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడ తామని తెలిపారు.

యాసంగి వరి సాగుపై జాగ్రత్త

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై రూ. 1.21 లక్షల కోట్లు ఖర్చు చేసినా ఆశించిన ఫలితాలు రాలేదని ఉత్తమ్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమిస్తూ వరి సాగుకు అవసరమైన చర్యలు చేపట్టిందన్నారు. తక్కువ వర్షపాతంతో నీటి కొరత తలెత్తే అవకాశం ఉన్నందున యాసంగిలో వరి సాగుపై రైతులు జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

సూర్యాపేట మీదుగా రైల్వే లైనుకు కృషి

తుంగతుర్తి ప్రాంతానికి గోదావరి జలాలను తరలించేందుకు రూ. 1,000 కోట్లతో ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. హైదరాబాద్ నుంచి సూర్యాపేట, కోదాడ మీదుగా విజయవాడ వరకు ఆరు వరుసల రహదారి పనులను త్వర గా పూర్తి చేస్తామని, సూర్యాపేట మీదుగా రైల్వే లైన్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. సభలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, ఎంపీలు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మందుల సామేలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పర్యాటక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ప్రీతం, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను తనిఖీ చేసిన కలెక్టం

ఆదిలాబాద్, నవంబర్ 6 :

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన యంత్రాల భద్రత, పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం స్థానిక శాంతినగర్‌లోని ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల గోదాంను తనిఖీ చేశారు. ప్రతి నెలా నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా గోదాంను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, ఓటరు ధ్రువీకరణ యంత్రాల నిర్వహణకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా యంత్రాలను భద్రపర చడం, వాటి పర్యవేక్షణ చేపట్టడం వంటి అంశాలపై ఆరా



తీశారు. ఎన్నికల ప్రక్రియలో వినియోగించే యంత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. అందులో భాగంగానే నిర్ణీత వ్యవధిలో గోదాంలను తనిఖీ చేస్తూ, యంత్రాల నిల్వ, నిర్వహణ తీరును అధికారులు పరిశీలిస్తుంటారు. ఈ తనిఖీ కూడా నెలవారీ పర్యవేక్షణ కార్యక్రమంలో భాగంగా కొనసాగింది. జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి నలంద ప్రియ, నాయబ్ తహసీల్దార్ మధుసూదన్ ఈ తనిఖీలో పాల్గొన్నారు. కలెక్టర్‌తో కలిసి గోదాంలోని ఏర్పాట్లను పరిశీలించారు. తనిఖీ సమయంలో సంబంధిత విభాగాల సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల గోదాంలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం ద్వారా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుంది. జిల్లా స్థాయిలో ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యారు.

మావలో ఐటీ టవర్ ప్రారంభానికి ఏర్పాట్లు

ఆదిలాబాద్, నవంబర్ 6 :

ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలో ఈ నెల 9న ఐటీ టవర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శివప్రసాద్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజర్షిషాను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రారంభోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని ఆయనకు అందజేశారు. మావలో ఐటీ టవర్ ప్రారంభం కానుండటంతో జిల్లాలో సాంకేతిక రంగ అభివృద్ధిపై ఆశలు పెరుగుతున్నాయి. ఐటీ రంగానికి సంబంధించిన కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఈ భవనం కీలకంగా నిలవనుంది. జిల్లాలో సాంకేతిక రంగ విస్తరణకు, కొత్త అవకాశాల కల్పనకు ఈ ప్రారంభోత్సవం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, ఆహ్వానాల ప్రక్రియలో భాగంగా టీజీఐఐసీ అధికారులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వివరాలు అందించారు.



మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ భేటీ సందర్భంగా ఆహ్వాన పత్రాన్ని కలెక్టర్‌కు అందించి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్. రాజేశ్వర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శివప్రసాద్ కలెక్టర్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందజేసిన కార్యక్రమంలో వారంతా పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున సంబంధిత అధికారులు కూడా ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో భాగస్వాములు కానున్నారు. మావలో ఐటీ టవర్ ప్రారంభంతో ఆదిలాబాద్ జిల్లాలో సాంకేతిక రంగానికి కొత్త గుర్తింపు లభిస్తుందని ఆశిస్తున్నారు. ఈ నెల 9న జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఐటీ ఆధారిత అభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉంది. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన దిశగా ఈ మౌలిక సదుపాయం ఎంతవరకు దోహదపడుతుందనేది ఆసక్తికరంగా మారింది.

కాంగ్రెస్ నేతలను ప్రశ్నిస్తే అరెస్టులా?

హైదరాబాద్, నవంబర్ 6 :

ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యాఖ్యలను ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ నాయకుడు, కార్పొరేషన్ మాజీ చైర్మన్ బాలరాజు యాదవ్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ విమర్శించారు. ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉందని, ఆ హక్కును పోలీసు చర్యలతో అడ్డుకోవాలని చూడటం సరికాదని పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న రాజకీయ విమర్శలకు ప్రతిపక్ష నేతలు సమాధానం చెప్పడం సహజమని రాజీవ్ సాగర్ అన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై బల్మూరి వెంకట్ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని, వాటికి బాలరాజు యాదవ్ రాజకీయంగా స్పందిస్తే పోలీసు కేసులతో అణచివేయాలని చూడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాజకీయ విమర్శలకు రాజకీయంగానే సమాధానం చెప్పాలే తప్ప అరెస్టుల ద్వారా ప్రతిపక్షాలను



భయపెట్టకూడదని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షాల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నవారు చేసే విమర్శలు రాజకీయ వ్యాఖ్యలుగా పరిగణించినప్పుడు, వాటికి ప్రతిపక్షాలు ఇచ్చే సమాధానాలు నేరాలుగా ఎలా మారుతాయని నిలదీశారు. ప్రశ్నించే గొంతుకలను భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఇది ప్రభుత్వ అసహనానికి నిదర్శనమని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి, వాటిని గుర్తుచేసే నాయకులపై కక్ష సాధింపు చర్యలకు దిగడం సిగ్గుచేటని రాజీవ్ సాగర్ మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే వారిని అరెస్టులతో భయపెట్టడం వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై మరింత వ్యతిరేకత పెరుగుతుందని హెచ్చరించారు. విమర్శలను స్వీకరించి, ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. బాలరాజు యాదవ్‌పై నమోదైన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఆయనను ఎలాంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలని మేడే రాజీవ్ సాగర్ డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల గొంతును అణచివేయాలనే ప్రయత్నాలను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు, ప్రశ్నించే హక్కుకు గౌరవం ఇవ్వాలని, రాజకీయ విమర్శలను పోలీసు కేసులతో ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదని వ్యాఖ్యానించారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు

చేగుంట, నవంబర్ 6 :

అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని, వివిధ కారణాలతో ఇప్పటివరకు ఇళ్ల పట్టాలు అందని వారికి మరోసారి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి పట్టాలు అందజేస్తామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. చేగుంట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలు, కల్యాణలక్ష్మి పథకం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టారని కొత్త ప్రభాకర్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ పథకం ద్వారా వేలాది నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమైందన్నారు. అలాగే ఆడపిల్లల వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేసి లక్షలాది కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచారని వివరించారు.

ప్రస్తుతం కొంతమంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందని పరిస్థితి ఉందని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



కాప్రాలో నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి కసరత్తు

హైదరాబాద్, నవంబర్ 6 :

కాప్రా ప్రాంతంలో నూతన మండల రెవెన్యూ అధికారి కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన కాప్రా మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వహణ, నూతన భవన నిర్మాణానికి సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో కూడిన భవనం అవసరమని అభిప్రాయపడ్డారు. కాప్రా మండల రెవెన్యూ అధికారి మతీన్‌తో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నూతన కార్యాలయ భవన నిర్మాణానికి అనువైన ప్రభుత్వ భూమి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్థల పరిస్థితులు, భవన నిర్మాణానికి అవసరమైన విస్తీర్ణం, ఇతర పరిపాలనా అంశాలపై చర్చించారు. నిర్మాణానికి సంబంధించి ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పాత కార్యాలయ భవనం స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించాలనే ప్రతిపాదనపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రజలు తమ రెవెన్యూ సంబంధిత పనుల కోసం కార్యాలయానికి వచ్చినప్పుడు ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన సదుపాయాలు కల్పించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. ఉద్యోగులు విధులు నిర్వహించేందుకు అనువైన వాతావరణంతో పాటు ప్రజలకు అవసరమైన సేవలు ఒకేచోట అందేలా భవన నిర్మాణ ప్రణాళిక ఉండాలని సూచించారు.



గోదావరి పుష్కరాలకు పకడ్బందీ కార్యాచరణ

పెద్దపల్లి, నవంబర్ 6 :

2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. పుష్కరాల సందర్భంగా జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, అవసరమైన నిధులపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు, జె. అరుణశ్రీలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్న పుష్కరాల కోసం ఇప్పటి నుంచే ఏర్పాట్లు ప్రారంభించాలని స్పష్టం చేశారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను ముందుగానే గుర్తించి ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, రహదారుల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. భక్తుల రాకపోకలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలు, వాహనాల నిలుపుదల ప్రాంతాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టాల్సిన పనులు, వాటికి అవసరమయ్యే నిధులు, అంచనా వ్యయంతో కూడిన వివరాలను సమర్పించాలని ఆదేశించారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి భద్రతా ఏర్పాట్లు పటిష్ఠం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలీసు బందోబస్తు, రహదారులపై రద్దీ నియంత్రణ, వాహనాల రాకపోకల క్రమబద్ధీకరణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు.



సిరీస్‌పై కన్ను..

రెండో వన్డేలో భారత్ సమరానికి సై!

తొలి వన్డేలో విజయంతో ఉత్సాహంగా టీమిండియా.. ఆధిక్యాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం!

సొంతగడ్డపై పుంజుకోవాలని న్యూజిలాండ్ పట్టుదల.. భారత బౌలర్లను ఎదుర్కోవడమే సవాల్!

కోహ్లీ, రోహిత్‌పైనే అభిమానుల ఆశలు.. టాపార్డర్‌తో పాటు మిడిలార్డర్‌పైనా దృష్టి!



తొలి వన్డేలో అదరగొట్టిన టీమిండియా మరో విజయంపై కన్నేసింది. ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా శనివారం న్యూజిలాండ్‌తో రెండో పోరుకు సిద్ధమైంది. ఆక్లాండ్‌లో బౌలింగ్‌తో ప్రత్యర్థిని కట్టడి చేసి, బ్యాటింగ్‌లోనూ సత్తాచాటిన భారత్.. వెల్లింగ్టన్‌లోనూ అదే జోరు కొనసాగించాలని భావిస్తోంది. మరోవైపు తొలి ఓటమికి ప్రతీకారం తీర్చుకుని సిరీస్‌ను సమం చేయాలని కివీస్ పట్టుదలతో ఉంది.

ఒకవైపు విరాట్ కోహ్లీ.. మరోవైపు రోహిత్ శర్మ.. యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో టీమిండియా మరో సమరానికి సిద్ధమైంది. తొలి వన్డేలో కోహ్లీ మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా, రోహిత్ మాత్రం నిరాశపరిచాడు. రెండో వన్డేలో సీనియర్ ద్వయం నుంచి భారీ ఇన్నింగ్స్‌లను అభిమానులు ఆశిస్తున్నారు. భారత మిడిలార్డర్ కూడా బాధ్యత తీసుకోవాల్సిన సమయమిది.

సిరీస్‌లో ఆధిపత్యం ఎవరిదో తేల్చే మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. తొలి వన్డేలో ఓటమిపాలైన న్యూజిలాండ్‌కు రెండో మ్యాచ్ కీలకంగా మారగా.. విజయంతో 2-0 ఆధిక్యంలోకి వెళ్లాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. సొంత ప్రేక్షకుల మధ్య కివీస్ ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

భారత్ మరో విజయంపై గురిపెట్టింది. న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా రెండో వన్డేకు రంగం సిద్ధమైంది. శనివారం వెల్లింగ్టన్‌లోని హెచ్‌ఎన్‌ఆర్‌వై స్టేడియం వేదికగా ఇరు జట్లు తలపడనున్నాయి. తొలి వన్డేలో ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించిన శుభ్‌మన్ గిల్ సేన.. రెండో మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగించి సిరీస్‌లో ఆధిక్యాన్ని పెంచుకోవాలని భావిస్తోంది. మరోవైపు సొంతగడ్డపై తొలి మ్యాచ్‌లో ఎదురైన పరాభవానికి బదులివ్వాలని మిచెల్ సాంట్నర్ సేన పట్టుదలతో ఉంది.

తొలి పోరులో భారత జోరు

ఆక్లాండ్‌లో జరిగిన తొలి వన్డేలో భారత బౌలర్లు అద్భుత ప్రదర్శన చేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్‌ను 185 పరుగులకే కట్టడి చేశారు. అర్ష్‌దీప్ సింగ్ నాలుగు వికెట్లతో చెలరేగగా, గుర్నూర్ బ్రార్ మూడు వికెట్లు పడగొట్టి కివీస్ పతనాన్ని శాసించాడు. అన్షుల్ కాంబోజ్ రెండు వికెట్లతో తనవంతు పాత్ర పోషించాడు. అనంతరం వర్షం కారణంగా లక్ష్యం మారగా.. భారత్ 143 పరుగుల లక్ష్యాన్ని ఐదు వికెట్లు కోల్పోయి 22.4 ఓవర్లలో ఛేదించింది.

కోహ్లీ మెరుపులు.. రోహిత్‌పై ఆశలు

భారత ఛేదనలో విరాట్ కోహ్లీ ప్రధాన ఆకర్షణగా నిలిచాడు. కేవలం 51 బంతుల్లో 74 పరుగులు సాధించి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. శుభ్‌మన్ గిల్ 37 పరుగులతో అతడికి అండగా నిలిచాడు. అయితే రోహిత్ శర్మ డకౌట్ కావడం అభిమానులను నిరాశపరిచింది. రెండో వన్డేలో రోహిత్ తిరిగి ఫామ్‌లోకి రావాలని జట్టు ఆశిస్తోంది. కోహ్లీ తన జోరును కొనసాగిస్తే భారత బ్యాటింగ్ మరింత బలపడనుంది.

మిడిలార్డర్‌కు అసలైన పరీక్ష

తొలి మ్యాచ్‌లో టాపార్డర్ రాణించినప్పటికీ మిడిలార్డర్‌లో కొన్ని లోపాలు బయటపడ్డాయి. 114 పరుగుల వద్ద ఒక వికెట్‌తో పటిష్టంగా కనిపించిన భారత్.. కొద్దిసేపటికే 136 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా స్వల్ప వ్యవధిలో వికెట్లు చేజార్చుకోవడం ఆందోళన కలిగించింది. రెండో వన్డేలో శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ వంటి ఆటగాళ్లు బాధ్యతాయుతంగా ఆడాల్సి ఉంది. తొలి మ్యాచ్‌లో ఎదురైన పొరపాట్లను సరిదిద్దుకుంటే భారత బ్యాటింగ్ మరింత పటిష్టంగా మారుతుంది.

కివీస్‌కు గాయాల బెడద

మరోవైపు న్యూజిలాండ్ జట్టుకు గాయాల సమస్యలు ఎదురవుతున్నాయి. రాచిన్ రవీంద్ర, మార్క్ చాప్‌మన్ ఇప్పటికే సిరీస్‌కు దూరమవగా.. తొలి వన్డేకు ముందు డెవాన్ కాన్వే కూడా శిక్షణ సమయంలో గాయపడి మిగిలిన వన్డేలకు దూరమయ్యాడు. దీంతో కివీస్ బ్యాటింగ్ కూర్పుపై ప్రభావం పడే అవకాశముంది. హెన్రీ నికోల్స్, విల్ యంగ్, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్, టామ్ లాథమ్‌లపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది.

బౌలింగ్‌లోనూ భారత్‌కు బలం

తొలి వన్డేలో భారత పేసర్లు చూపిన ప్రదర్శన జట్టుకు ఆత్మవిశ్వాసాన్నిచ్చింది. అర్ష్‌దీప్, గుర్నూర్, కాంబోజ్‌లతో పాటు కుల్దీప్ యాదవ్ వంటి స్పిన్నర్లు ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టగలరు. అయితే జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు విశ్రాంతిలో ఉండగా, ప్రసిద్ధ్ కృష్ణ ఫిట్‌నెస్ సమస్యలతో అందుబాటులో లేడు. ఈ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న బౌలర్లు సమష్టిగా రాణించడం కీలకం.

2027 ప్రపంచకప్‌కు సన్నాహాలు

2027 వన్డే ప్రపంచకప్‌కు ముందు జట్టు కూర్పును పరీక్షించుకునేందుకు ఈ సిరీస్ భారత్‌కు కీలకం కానుంది. యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పించడంతో పాటు సీనియర్ల అనుభవాన్ని ఉపయోగించుకోవాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సరైన సమతూకాన్ని సాధించడం ప్రధాన లక్ష్యం. రెండో వన్డేలో ఆటగాళ్ల ప్రదర్శనపై సెలెక్టర్ల దృష్టి కూడా ఉండనుంది. మొత్తంగా తొలి విజయంతో ఆత్మవిశ్వాసంతో ఉన్న భారత్.. రెండో విజయంతో సిరీస్‌పై పట్టుబిగించాలని చూస్తోంది. మరోవైపు కివీస్‌కు ఇది ప్రతిష్ఠాత్మక పోరు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఎవరు పైచేయి సాధిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.



టెస్టులకు షమీ గుడ్‌బై

భారత క్రికెట్‌లో మరో శకం ముగిసింది. తన పదునైన బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను వణికించిన స్టార్ పేసర్ మహ్మద్ షమీ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 13 ఏళ్ల పాటు తెల్లజెర్సీలో సాగిన ప్రయాణానికి భావోద్వేగ ప్రకటనతో ముగింపు పలికాడు. 64 టెస్టులు.. 229 వికెట్లు.. ఎన్నో చిరస్మరణీయ ప్రదర్శనలతో భారత క్రికెట్‌లో తనదైన ముద్ర వేసుకున్నాడు.

న్యూఢిల్లీ: భారత క్రికెట్‌లో మరో అధ్యాయం ముగిసింది. టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 13 ఏళ్ల పాటు భారత టెస్టు జట్టుకు సేవలందించిన ఈ కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్.. తన నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా భావోద్వేగ సందేశంతో వెల్లడించాడు. తెల్లజెర్సీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ.. టెస్టు క్రికెట్ తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన భాగమని పేర్కొన్నాడు. షమీ తన టెస్టు కెరీర్‌ను ప్రారంభించిన రోజే రిటైర్మెంట్ ప్రకటించడం విశేషం. 2013 నవంబర్ 6న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్‌లోనే రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 9 వికెట్లు పడగొట్టి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇప్పుడు సరిగ్గా 13 ఏళ్ల తర్వాత అదే తేదీన టెస్టులకు వీడ్కోలు పలికాడు. టెస్టులకు వీడ్కోలు చెబుతూ షమీ తన సందేశంలో తెల్లజెర్సీకి వీడ్కోలు పలుకుతున్నానని, అయితే దానితో ముడిపడిన జ్ఞాపకాలకు ఎప్పటికీ వీడ్కోలు చెప్పలేనని పేర్కొన్నాడు. తన కెరీర్‌లో ప్రతి వికెట్, ప్రతి పోరాటం, ప్రతి గాయం, ప్రతి పునరాగమనం ఎన్నో పాఠాలు నేర్పాయని గుర్తుచేసుకున్నాడు. తనకు అండగా నిలిచిన సహచర ఆటగాళ్లు, కోచ్‌లు, కుటుంబ సభ్యులు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు. బీసీసీఐ, క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పాడు.



చరిత్ర సృష్టించిన ధీనిధి

భారత యువ స్విమ్మర్ ధీనిధి దేసింఘు కొత్త చరిత్ర సృష్టించింది. యూత్ ఒలింపిక్స్‌లో రెండు వ్యక్తిగత పతకాలు గెలిచిన తొలి భారతీయ ప్లేయర్‌గా గుర్తింపు పొందింది. శుక్రవారం జరిగిన మహిళల స్విమ్మింగ్ 200 మీటర్ల ఫ్రీస్టయిల్ ఈవెంట్‌లో కర్ణాటకకు చెందిన 16 ఏళ్ల ధీనిధి కాంస్య పతకం దక్కించుకుంది. ధీనిధి 2ని:02.28 సెకన్లలో రేసును ముగించి మూడో స్థానంలో నిలిచింది. ఇవే క్రీడల్లో ధీనిధి 100 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలోనూ కాంస్య పతకం సాధించింది. మరోవైపు పురుషుల 200 మీటర్ల బటర్‌ఫ్లయ్ ఈవెంట్‌లో భారత స్విమ్మర్ తీర్థాంక్ పేగు కాంస్య పతకం గెలిచాడు. అస్సాంకు చెందిన 17 ఏళ్ల తీర్థాంక్ ఫైనల్ రేసును 2ని:01.25 సెకన్లలో ముగించి మూడో స్థానంలో నిలిచాడు. ఈక్వెస్ట్రియన్ క్రీడాంశం జంపింగ్ ఈవెంట్ ఫైనల్లో హైదరాబాద్‌కు చెందిన 15 ఏళ్ల మంతెన శ్రేష్ఠ్ రాజు ఏడో స్థానంలో నిలిచాడు. మహిళల ఆర్చరీ క్వాలిఫయింగ్ రౌండ్‌లో గాథ 687 పాయింట్లతో మూడో స్థానం దక్కించుకుంది. సోమవారం మెడల్ ఈవెంట్‌లో గాథ మూడో సీడ్‌గా బరిలోకి దిగుతుంది. బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ విభాగంలో భారత క్రీడాకారిణి తన్వీ పత్రి రన్నరప్‌గా నిలిచి రజత పతకం సొంతం చేసుకుంది.



అథ్లెట్ల కమిషన్ చైర్‌పర్సన్‌గా పీవీ సింధు

హర్మన్‌ప్రీత్ సింగ్‌కు వైస్ చైర్మన్ బాధ్యతలు.. 2026--2030 వరకు పదవీకాలం

భారత బ్యాడ్మింటన్ స్టార్, రెండుసార్లు ఒలింపిక్ పతకాలు సాధించిన పీవీ సింధుకు మరో అరుదైన గౌరవం దక్కింది. భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అథ్లెట్ల కమిషన్ చైర్‌పర్సన్‌గా ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్, ఒలింపిక్ పతక విజేత హర్మన్‌ప్రీత్ సింగ్ వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. శుక్రవారం ఈ మేరకు ఎన్నికల అధికారి సంజయ్ కె. శ్రీవాస్తవ అధికారికంగా ప్రకటించారు.

అథ్లెట్ల తరపున కీలక బాధ్యతలు

భారత క్రీడాకారుల సమస్యలు, అవసరాలు, హక్కులను ఒలింపిక్ సంఘం దృష్టికి తీసుకెళ్లడంలో అథ్లెట్ల కమిషన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కమిషన్‌కు సింధు నాయకత్వం వహించనున్నారు. క్రీడాకారుల సంక్షేమం, వారికి మెరుగైన అవకాశాలు కల్పించడం, క్రీడా పరిపాలనలో అథ్లెట్ల భాగస్వామ్యాన్ని పెంచడం వంటి అంశాల్లో ఈ కమిషన్ ప్రాతినిధ్యం వహిస్తుంది. సింధు, హర్మన్‌ప్రీత్ ఇద్దరూ తమ పదవులకు నామినేషన్లు దాఖలు చేసిన ఏకైక అభ్యర్థులు కావడంతో ఎన్నికలు నిర్వహించకుండానే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. కమిషన్‌లోని జనరల్ బాడీ ప్రతినిధులుగా ప్రముఖ వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను, స్విమ్మర్ సాజన్ ప్రకాశ్ ఎన్నికయ్యారు. వీరు కూడా ఏకగ్రీవంగానే ఎన్నికయ్యారు. కమిషన్‌లో మహిళల హాకీ జట్టు కెప్టెన్ సలీమా టెటే, షూటర్ స్వప్నిల్ కుసాలే, ఫెన్సర్ భవానీ దేవి, అథ్లెట్ తజిందర్‌పాల్ సింగ్ తూర్, మాజీ ఆర్చర్ బొంబైలా దేవి, మన్‌జీత్ సింగ్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.

నాలుగేళ్ల పాటు పదవీకాలం

2026 నుంచి 2030 వరకు నాలుగేళ్ల పాటు ఈ కమిషన్ పదవీకాలం కొనసాగనుంది. డిసెంబర్ 5న జరగనున్న భారత ఒలింపిక్ సంఘం ఎన్నికల అనంతరం సింధు, హర్మన్‌ప్రీత్‌లు ఐఓఏ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో సభ్యులుగా బాధ్యతలు చేపట్టనున్నారు. అథ్లెట్ల తరపున ఒలింపిక్ సంఘం నిర్ణయాల్లో వీరి ప్రాతినిధ్యం ఉండనుంది. రెండుసార్లు ఒలింపిక్ పతకాలు సాధించి భారత క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సింధు, ఇప్పుడు క్రీడాకారుల సమస్యలను పరిష్కరించే బాధ్యతను కూడా చేపట్టడం విశేషం

వయ్యారి చిత్రం





సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

'హను-మాన్' చిత్రంతో పాన్-ఇండియా స్థాయిలో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని గ్లోబల్ గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో తేజ సజ్జా త్వరలోనే బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెప్పి ఓ ఇంటివాడు కాబోతున్నారు. ఈ క్రమంలో ఆయన తన జీవితంలో సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే అంగరంగ వైభవంగా జరగనున్న తన నిశ్చితార్థ వేడుక కు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని తేజ సజ్జా సాదరంగా ఆహ్వానించారు.శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తేజ సజ్జా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు తన నిశ్చితార్థ ఆహ్వాన పత్రికను అందజేసి, వేడుకకు హాజరుకావాల్సిందిగా కోరారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను, వివరాలను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం అధికారికంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. సీఎం కూడా తేజ సజ్జాకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేసినట్లు సమాచారం.



ఇదెవరూ ఊహించలేదు

భారతీయ చిత్ర పరిశ్రమలో విజువల్ వండర్స్, భారీ సెట్టింగ్స్, అద్భుతమైన వీఎఫ్ఎక్స్ మాయాజాలానికి కేరాఫ్ అడ్రస్ ఎవరంటే టక్కున గుర్తొచ్చే పేరు శంకర్ తెరపై కనీవినీ ఎరుగని విజువల్స్‌ను ఆవిష్కరించడంలో ఆయన తర్వాతే ఎవరైనా. అలాంటి స్టార్ డైరెక్టర్ శంకర్ నుంచి ఒక సినిమాపై ప్రశంసలు దక్కడం అంటే అది మామూలు విషయం కాదు. తాజాగా నితీష్ తివారి దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిన పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ' పై శంకర్ ప్రశంసల వర్షం కురిపించారు. సోషల్ మీడియా వేదికగా ఆయన ఇచ్చిన రివ్యూ ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితీష్ తివారిలపై ప్రశంసలు కురిపిస్తూ శంకర్ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు.. "రామాయణ.. వాట్ ఎ స్పెక్టకిల్! ఇలాంటి విజువల్స్‌ను ఇండియన్ సినిమాలో నేనెప్పుడూ చూడలేదు. భారతీయ సినిమాను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లిన నమిత్ మల్హోత్రా, నితీష్ తివారిలకు నా హృదయపూర్వక అభినందనలు. మైండ్ బ్లోయింగ్ వీఎఫ్ఎక్స్, అత్యున్నత నిర్మాణ విలువలు, కళ్లు చెదిరే లుక్ అండ్ ఫీల్, ఏఆర్ రెహమాన్ - హన్స్ జిమ్మెర్ అందించిన అద్భుతమైన సంగీతం, భారీ సౌండ్ ఎఫెక్ట్స్ సినిమాను మరో స్థాయికి చేర్చాయి" అంటూ కొనియాడారు. ఈ చిత్రంలో రావణాసురుడిగా నటించిన కన్నడ రాకింగ్ స్టార్ యశ్ నటనను శంకర్ ప్రత్యేకంగా కొనియాడారు. తెరపై ప్రతి ఫ్రేమ్‌లోనూ యశ్‌ను చూడటం ఒక అద్భుతమైన అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు.

'కాకా'పై పుకార్లకు చెక్..



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'కాకా' విడుదలపై గత కొద్దిరోజులుగా నెలకొన్న సందిగ్ధతకు ప్రముఖ రచయిత కోన వెంకట్ తనదైన శైలిలో తెరదించారు. సినిమా సంక్రాంతికి రావడం లేదంటూ వస్తున్న వదంతులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ ఘాటైన పోస్ట్ చేశారు. "'కాకా' సినిమాపై వస్తున్న అన్ని పుకార్లకు, నిరాధార కథనాలకు ఇక సెలవు. మిమ్మల్ని నిరాశపరుస్తున్నందుకు క్షమించండి, కానీ మేము జనవరి 13న ల్యాండ్ అవుతున్నాం. సంక్రాంతికి 'కాకా' వస్తున్నాడు, అసలైన పండగ తెస్తున్నాడు" అని కోన వెంకట్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ఒక్క ప్రకటనతో సినిమా విడుదల తేదీపై ఉన్న అనుమానాలకు ఆయన పూర్తిస్థాయిలో చెక్ పెట్టారు. చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ సారథ్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో అనశ్వర రాజన్, నివేదా పేతురాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రబృందం ఒకేసారి చిత్రీకరణ, డబ్బింగ్ పనులను సమాంతరంగా జరుపుతూ సినిమాను వేగంగా పూర్తి చేస్తోంది. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను కూడా పంచుకుని, పనులు ఎంత వేగంగా సాగుతున్నాయో తెలియజేసింది. వచ్చే ఏడాది సంక్రాంతి బరి హోరాహోరీగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే వెంకటేశ్, కల్యాణ్ రామ్ నటిస్తున్న చిత్రాన్ని అనిల్ రావిపూడి దర్శకత్వంలో జనవరి 12న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు సూపర్ స్టార్ రజినీకాంత్ 'ధర్మన్' సినిమాతో పాటు మరికొన్ని చిత్రాలు కూడా ఇదే పండక్కి పోటీ పడనున్నాయి.



శ్రీరాముడి వనవాసం
14 ఏళ్లే..

నటుడు, ఏపీ డిప్యూటీ పవన్ కల్యాణ్ మాజీ భార్య, నటి రేణూ దేశాయ్ తన గుర్తింపు, వ్యక్తిగత జీవితంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్‌తో విడాకులు తీసుకుని 14 ఏళ్లు పూర్తయినా, ప్రజలు ఇప్పటికీ తనను ఆయనతో ముడిపెట్టి చూడటంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరాముడి వనవాసం 14 ఏళ్లకే ముగిసిందని, కానీ తన 'వనవాసం' ఎప్పుడు ముగుస్తుందోనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో మాట్లాడిన రేణూ దేశాయ్.. తెలుగు ప్రజల దృష్టిలో తన జీవితం 1999లో 'బద్రి' సినిమాతోనే మొదలైనట్లుగా చూస్తారని, అంతకుముందు తనకంటూ ఒక ఉనికి లేనట్లుగా వ్యవహరిస్తారని అన్నారు. "నా జీవితం 1999 జూన్‌లో బద్రి సినిమా కోసం వచ్చినప్పుడే మొదలైనట్లు ప్రజలు భావిస్తారు. దానికి ముందు నాకు జీవితం లేదా? 14 ఏళ్లు గడిచాయి. సాక్షాత్తూ శ్రీరాముడికే 14 ఏళ్లకే వనవాసం ముగిసింది. నా ఈ వనవాసం ఎప్పుడు ముగుస్తుంది?" అని ఆమె ఆవేదనతో ప్రశ్నించారు.



దారుణంగా మోసపోయా

'2020లో నా ప్రేమ బ్రేకప్ అయింది. ఆ బంధంలో నేను దారుణంగా మోసపోయా. నమ్మిన మనిషే వెన్నుపోటు పొడవడంతో నా మనసు ముక్కలైంది' అని రెజీనా పేర్కొన్నారు. ఆ బాధ నుంచి బయటపడటానికి చాలా కాలం పట్టిందని, ఆ సమయంలో తనకు ఎదురైన మానసిక వేదనను మాటల్లో చెప్పలేనని తెలిపారు.

'నా సమయాన్ని, నా ఆలోచనలను నాకోసమే కేటాయించుకోవాలని నిర్ణయించుకున్నాను. సరిగ్గా అదే సమయంలో కరోనా లాక్‌డౌన్ మొదలైంది. ఆ సమయం నాకు ఒక విధంగా వరంగా మారింది. బయటి ప్రపంచానికి దూరంగా ఉంటూ నన్ను నేను ప్రేమించుకోవడం నేర్చుకున్నాను. ఆ రోజుల్లో నాకు నేను ఇచ్చుకున్న ధైర్యమే ఈ రోజు నన్ను ఈ స్థాయి ప్రశాంతతకు చేర్చింది' అని రెజీనా వివరించారు. తెలుగులో 'శివ మనసులో శృతి', 'రొటీన్ లవ్ స్టోరీ', 'సుబ్రహ్మణ్యం ఫర్ సేల్', 'ఎవరు' వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన రెజీనా.. ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల అజిత్ నటించిన తమిళ చిత్రం 'విడాముయర్చి'లో ప్రతినాయిక పాత్రలో కనిపించి మెప్పించారు. హీరోయిన్‌గా అలరించిన రెజీనా.. ఇప్పుడు ప్రతినాయిక పాత్రలతోనూ తన నటనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. అలా ఈ రోజు విడుదలైన నయనతార 'మహాశక్తి' మూవీలోనూ నెగిటివ్ రోల్‌లో ప్రేక్షకులను మెప్పించారు.

అంతర్జాతీయ ఎమ్మీ వేదికపై
విజయ్ సేతుపతి..

ప్రముఖ తమిళ నటుడు, 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి తన కెరీర్‌లో మరో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. న్యూయార్క్‌లో నవంబర్ 23న జరగనున్న 54వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల వేదికలో ఆయన ప్రజెంటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై అవార్డును ప్రదానం చేయనున్న తొలి భారతీయ నటుడిగా విజయ్ సేతుపతి చరిత్ర సృష్టించబోతున్నారు. భారతీయ నటులు అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటుతున్న తరుణంలో ఈ గౌరవం దక్కడం గర్వకారణం. గతంలో 2016లో నటి ప్రియాంక చోప్రా ప్రైమ్‌టైమ్ ఎమ్మీ అవార్డుల వేదికపై ప్రజెంటర్‌గా మెరిశారు. అయితే, ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల వేదికపై ఈ గౌరవం దక్కించుకున్న తొలి భారతీయ నటుడు విజయ్ సేతుపతే. భారతీయ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ ఉ సైన్సెస్ బోర్డు సభ్యురాలు, నిర్మాత కవితా గుప్తా కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో కమెడియన్ వీర్ దాస్‌ను హోస్ట్‌గా పరిచయం చేసింది కూడా ఆమే కావడం విశేషం.





ప్రభుత్వ ఒత్తిడితో కథ మార్చారా?

'మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్' కథను ప్రభుత్వ ఒత్తిడితో మార్చారన్న ప్రచారాన్ని బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ ఖండించారు. సెన్సార్ బోర్డు అభ్యంతరాల వల్ల సినిమా నిలిచిపోయిందన్న వార్తల్లోనూ నిజం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం ముంబైలో నిర్వహించిన సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమంలో ఆయన ఈ విషయాలపై స్పందించారు. ప్రభుత్వం చెప్పడంతో కథను తిరిగి రాశారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని సల్మాన్ అన్నారు. "ఇదంతా అబద్ధం. మా సినిమా సైనికులు, వారి కుటుంబాలు ఎదుర్కొనే పరిస్థితుల చుట్టూ తిరుగుతుంది.

This newspaper is Owned and Published by **BOMMAKANTI SHRAVAN KUMAR** from H.No.4-36, Balwanthapoor, Mallial, Jagitial District, Telangana, 505452, Phone Number: 9493541919.
Edited by **BOMMAKANTI SHRAVAN KUMAR** and Printed by M/s Kakatiya Printers at #2-24-96/9, Near Sri Krishna Pharma, Laxminarayana Nagar, Ida Uppal, Medchal Malkajgiri District, Telangana, 500039. PRGI REGD No.: TGTEL/25/A1385 . Corporate Office: #1-5-431/20/4, GS Pride, Plot No.4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri District, Telangana, 500010. Landline: 040-35673004.